మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి: 32 సంచిక : 283 విశాఖపట్నం, 2 సెప్టెంబరు 2022 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

## ఆదాయం వనరులపై అధికారులతో సీఎం సమీక్ష



**అమరావతి:** రాష్ట్రంలో ఆదాయాన్ని సమకూరుస్తున్న శాఖలపై ఇవాళ సీఎం జగన్ తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఇందులో ఆదాయాల పరంగా వివిధ శాఖలు, వాటి లక్ష్యాలను సమీక్షించారు. లీకేజీలు లేకుండా, పారదర్శక విధానాలు అమలు చేయాలని సంబంధిత శాఖలకు సీఎం ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మద్యం వినియోగం బాగా తగ్గిందని అధికారులు సీఎంకు తెలిపారు.

2018-19లో లిక్కర్ అమ్మకాలు 384.31లక్షల కేసులు కాగా, ఇప్పుడు 2021-22లో 278.5 లక్షలకు తగ్గిందని అధికారులు సీఎంకు తెలిపారు. 2018-19లో బీరు అమ్మకాలు 277.10 లక్షల కేసులు కాగా, 2021-22లో 82.6 లక్షల కేసులకు తగ్గిందని తెలిపారు. 2018-19లో మద్యం విక్రయాలపై ఆదాయం రూ.20,128 కోట్లుకాగా, 2021-22లో మద్యం విక్రయయాలపై ఆదాయం రూ. 25,023 కోట్లుగా అధికారులు పేర్కొన్నారు.

రేట్లు షాక్ కొట్టేలా పెట్టడంతో మద్యం వినియోగం గణనీయంగా తగ్గిందని సీఎం తెలిపారు. బెల్టుషాపులు ఎత్తివేయడం, ధరలు విపరీతంగా పెంచడంతో వినియోగాన్ని బాగా నియంత్రించామన్నారు. గత ఆరు నెలల్లో అక్రమ మద్యం తయారీ, రవాణా, గంజాయిలకు సంబంధించి మొత్తంగా 20,127 కేసులు నమోదు చేశామని అధికారులు సీఎంకు తెలిపారు.

ఇందులో 16,027 మందిని అరెస్టు చేయగా, 1,407 వాహనాలు సీజ్ చేశామన్నారు. నాటుసారా తయారీయే వృత్తిగా ఉన్న గ్రామాలపై ప్రత్యేక దృష్టిపెట్టామని కూడా తెలిపారు.

దీనిపై స్పందించిన సీఎం జగన్.. నాటుసారా తయారీలో ఉన్న వారిని దాని నుంచి బయట పడేయాలని సూచించారు.ఆయా కుటుంబాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. స్వయం ఉపాధి పెంచి, వారికి గౌరవ ప్రదమైన ఆదాయాలు వచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. మాదక ద్రవ్యాలు, గంజాయి లాంటి వాటికి విద్యార్థులు, యువత లోనుకాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కాలేజీ, యూనివర్శిటీల ముందు ఎస్ఈబీ నంబర్‌ను డిస్‌ప్లే చేయాలని ఆదేశించారు. ఎస్ఈబీ నంబర్‌తో బోర్డులు పెట్టాలన్నారు.

గంజాయి సాగును నివారించేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలని, జీవనోపాధి కోసం ప్రత్యామ్నాయాలను వారికి సూచించాలని సీఎం కోరారు. మంచి పంటలను సాగుచేయడానికి అవసరమైన విత్తనాలు, ఇతర సహాయ సహకారాలు వారికి అందించాలన్నారు. దీంతోపాటు క్రమం తప్పకుండా గంజాయిసాగుపై దాడులు నిర్వహించాలన్నారు. గంజాయిని వదిలేసి వివిధ పంటలు సాగుచేస్తున్న వారికి ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చి, వారికి రైతు భరోసా వర్తింపు చేయాలని సీఎం ఆదేశాలు ఇచ్చారు.

ఏసీబీకి సంబంధించిన 14400 నంబర్ అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్దా కనిపించాలని సీఎం ఆదేశించారు. దీనికోసం కచ్చితంగా బోర్డులు పెట్టాలన్నారు. గ్రామ సచివాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకూ, పోలీస్‌స్టేషన్ నుంచి ఎస్పీకార్యాలయం వరకూ, పీడీఎస్ షాపుల వద్ద కూడా ఈ బోర్డులు కనిపించాలన్నారు. అన్ని ప్రభుత్వ విభాగాధిపతులతో మాట్లాడి.. దీన్ని అమలు చేయాలని సీఎం ఆదేశాలు ఇచ్చారు. సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులకు కొత్తరూపు ఇవ్వాలని సీఎం ఆదేశాలు ఇచ్చారు. పాస్‌పోర్టు ఆఫీసుల తరహాలో వీటిని తీర్చిదిద్దాలన్నారు.

అలాగే మైనింగ్‌కు సంబంధించి అన్నిరకాల అనుమతులు పొంది, లైసెన్స్‌లు తీసుకున్న వారు ఆ గనులను నిర్వహిస్తున్నారా? లేదా? అన్నది పరిశీలన చేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని కలెక్టర్‌తో కలిసి లైసెన్స్‌లు పొందిన చోట ఆపరేషన్స్‌లో ఉండేలా చూడాలన్నారు. ఒకవేళ ఆపరేషన్స్‌లో లేకపోతే కారణాలు కనుక్కొని ఆ మేరకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే.. వాటిని సానుకూలంగా పరిష్కరించే ప్రయత్నాలు చేయాలన్నారు. అన్ని అనుమతులూ పొంది ఆపరేషన్స్ చేయకపోతే ఆదాయాలు రావని జగన్ తెలిపారు. అలాగే ఎర్రచందనం విక్రయానికి అన్నిరకాల అనుమతులు వచ్చాయని అధికారులు తెలిపారు. అక్టోబరు - మార్చి

(మిగతా 2లో)

## యూపీఎస్సీ పోటీ పరీక్షలకు ఏర్పాట్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** యూపీఎస్సీ నిర్వహించబోతున్న పోటీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూపీఎస్సీ పరీక్షలకు సంబంధించి నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈనెల 4 వ తేదీ న ఆదివారం నాడు యూపీఎస్సీ కి సంబందించి నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావల్ అకాడమీ ఎగ్జామినేషన్ (II), మరియు కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ (II) పరీక్షలు జరుగనున్నాయని తెలిపారు. ఈ పరీక్షకు 6526 మంది అభ్యర్థులు జిల్లాలో హాజరుకానున్నట్లు తెలిపారు. అభ్యర్థులు, రూట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు కోవిడ్ నిబంధనలు, యూపీఎస్సీ గైడ్ లైన్స్ తు.చా తప్పకుండా పాటించాలని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి సంబంధిత అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. ప్రశ్నాపత్రాలు చేరవేత మొదలుకొని పరీక్ష పూర్తయ్యాక బండిల్స్ ను యూపీఎస్సీ కి చేరవేసే వరకు నిబంధనలను అనుసరించి పనిచేయాలని లైజనింగ్ ఆఫీసర్లు, సూపరింటెండెంట్ లకు ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్, స్మార్ట్ వాచెస్, ఇతర స్మార్ట్ పరికరాలను తీసుకురాకూడదని ఆయన చెప్పారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలని చీఫ్ సూపరింటెండెంట్ లకు ఆదేశించారు. విద్యార్థులు వారి పరీక్ష సమయం కంటే అరగంట ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు.పరీక్ష నిర్వహించబడు రోజున విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని , త్రాగు నీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉంచాలని

(మిగతా 2లో)

## నీటి తొట్టెలలో గణేశ నిమజ్జనం : జీవీఎంసీ ప్రయోగం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మొబైల్ గణేష్ నిమజ్జనం నీటి తొట్టెలకు విశేష స్పందన లభించింది. జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 6వ జోన్, 73, 76వ వార్డులలో జివిఎంసి ఏర్పాటు చేసిన గణేశ ప్రతిమల నిమజ్జన నీటి తొట్టెలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 73వ వార్డులో ఏర్పాటుచేసిన మొబైల్ గణేశ నిమజ్జనం నీటి తోట్టెలకు ప్రజల నుండి ఆదరణ బాగుందని, ప్రజల సౌకర్యార్థం వచ్చే సంవత్సరం ప్రతి వార్డులో కూడా ఇటువంటి నిమజ్జన నీటి తొట్టెలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు సహకరిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అనంతరం ఆ వార్డులో ఉన్న పార్క్ ను సందర్శించి పార్కులో సందర్శకులకు ఆహ్లాదంగా కలిగించే వాతావరణం కల్పించాలని, పార్కులో మరమ్మతులు ఏమైనా ఉంటే తక్షణమే పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వార్డులో కాలువలు, డ్రైన్లు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, రోడ్లపై ఉన్న చెత్త పోగులను ఎప్పటికప్పుడు తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు.

తదుపరి 76వ వార్డులో ఏర్పాటుచేసిన ప్లాస్టిక్ రహిత విఘ్నేశ్వర మండపాన్ని సందర్శించి పూజలు చేశారు. విఘ్నేశ్వర మండపం ధర్మకర్తలు కమిషనర్ ను శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా మండపం వద్ద గుడ్డ సంచులను పంపిణీ చేస్తూ పర్యావరణ హితమైన వినాయక ప్రతిమలను నగరం మొత్తం ప్రజలు పూజించారని, ఈ సందర్భంగా జివిఎంసి తరపున కమిషనర్ ప్రజలకు కృతజ్ఞతలు

(మిగతా 2లో)

## ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రులు- సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 5 వరకూ



**విజయవాడ, (విశాఖ సమాచారమ్):** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ ఆలయంలో దసరా శరన్నవరాత్రుల నిర్వహణకు షెడ్యూల్ ఖరారైంది. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో కలిపి పది రోజుల పాటు ఈ వేడుకలు జరగబోతున్నాయి. వరుసగా రెండేళ్ల పాటు కరోనా కారణంగా ఇబ్బందులు ఎదురై శరన్నవరాత్రులు కళతప్పిన నేపథ్యంలో ఈసారి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఈ ఏడాది ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రులకు సంబంధించి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన దుర్గగుడి ఈవో డి.భ్రమరాంబ అనంతరం వివరాలు వెల్లడించారు. సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 5 వరకూ దసరా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ ఏడాది 10 రోజుల పాటు ఉత్సవాలు ఉంటాయన్నారు. పది రోజుల పాటు పది అలంకారాల్లో అమ్మవారి దర్శనం ఉంటుందన్నారు. మూలా నక్షత్రం రోజున సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుంటారని ఈవో తెలిపారు.

ఈ ఏడాది దసరా శరన్నవరాత్రుల నిర్వహణ కోసం నెల రోజుల ముందే సమన్వయ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసుకున్నట్లు ఈవో భ్రమరాంబ వెల్లడించారు. దసరా మహోత్సవాలకు టెండర్లు పూర్తయ్యాయని, ఘాట్ రోడ్డులో క్యూలైన్ల ఏర్పాటు పనులు మొదలయ్యాయన్నారు. ఈ ఏడాది 80 లక్షలతో ప్రత్యేకంగా విద్యుద్ధీకరణ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ ఏడాది కూడా అంతరాలయ దర్శనాలు లేవన్నారు. కరోనా తగ్గుముఖం పట్టడంతో సుమారు 10 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు ఈవో పేర్కొన్నారు.

భక్తులకు 100 రూపాయలు ,300 రూపాయలు , ఉచిత దర్శనాలు ఉంటాయని ఈవో తెలిపారు. వీఐపీ బ్రేక్ దర్శనం ప్రతిపాదనల పై వచ్చే సమన్వయ కమిటీలో తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. 6o1 ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తిరుపతి మాదిరి నాణ్యత కలిగిన లడ్డూ ప్రసాదం అందిస్తామన్నారు. భక్తుల కోసం చండీహోమం, శ్రీచక్రనవార్చన, కుంకుమార్చనలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కుంకుమార్చనలో పాల్గొనే వారి కోసం

(మిగతా 2లో)

## ఏయూతో అమెరికాకు చెందిన ఏసిఐఆర్ ఎంఓయూ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో అమెరికాకు చెందిన ఎలియన్స్ ఫర్ కమర్షియలైజేషన్ అండ్ ఇన్నోవేషన్ రీసెర్చ్ (ఏసిఐఆర్) అవగాహన ఒప్పందం చేసుకుంది. గురువారం ఉదయం ఏయూ అమెరికన్ కార్నర్‌లో జరిగిన కార్యక్రమంలో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్,ఏసిఐఆర్ డైరెక్టర్ ఎరిక్ అజులే సంతకాలు చేశారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను, ఆవిష్కర్తలను తయారు చేసే వ్యవస్థను సంయుక్తంగా రెండు సంస్థలు ఏర్పాటు చేయడం, అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఇంక్యుబేటర్‌లకు, ఇంక్యుబేటర్ మేనేజర్లకు ఏయూ పరంగా అవసరమైన శిక్షణ తరగతులను నిర్వహిస్తారు. ఏయూలో నెలకొల్పిన ఇంక్యుబేషన్ హబ్‌తో అనుసంధానమై ఏసిఐఆర్ పనిచేస్తుంది. స్టార్టప్‌కు

(మిగతా 2లో)

## జగనన్న ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ అన్నారు .గురువారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటి నిర్మాణ సామాగ్రి సరఫరాకు సంబంధించి విశాఖపట్నం , అనకాపల్లి జిల్లాలలో స్టోన్ క్రషర్స్ యజమానులు, సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్బన్ ప్రాంతంలో నివాసం ఉంటున్న లబ్ధిదారులకు ఒక లక్ష గృహములు మంజూరు జరిగినట్లు తెలిపారు. గృహ నిర్మాణమునకు కావలసిన 20 టన్నుల ఇసుకను ఉచితంగా సరఫరా చేయుచు , నాణ్యమైన నిర్మాణ సామాగ్రి అనగా సిమెంటు, స్టీలు దర్వాజాలు, కిటికీలు, కరెంటు సామాగ్రి, సానిటరీ సామాగ్రి మరియు పెయింట్స్ మార్కెట్ ధరల కన్నా అతి తక్కువ ధరలకు ప్రభుత్వం వారిచే సరఫరా చేయబడుచున్నవని తెలిపారు. అందులో భాగంగా ఇంటి నిర్మాణమునకు కావలసిన పిక్క సరసమైన ధరలకు సరఫరా చేయుటకు స్టోన్ క్రషర్స్ యజమానులతో సమీక్షా జరుపగా వారు మార్కెట్ రేటు కన్నా తక్కువ ధరకు సరఫరా చేయుటకు అంగీకరించారన్నారు. .

ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు పి . శ్రీనివాసరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ ఆర్ . ప్రసంగరాజు , గనుల శాఖ ఉప సంచాలకులు డి.ఈ.వి.ఎస్.ఎస్.ఎన్ రాజు, గనుల శాఖ అదనపు సంచాలకులు పి.సుబ్రహ్మణ్యం, రోడ్లు, భవనాల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ కే.జాన్ సుధాకర్, మరియు స్టోన్ క్రషర్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ సీఐగా కూన దుర్గాప్రసాద్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలోని వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ సీఐగా కూన దుర్గాప్రసాద్ గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు.

ఈ నేపథ్యంలో కంచరపాలెంలోని తన కార్యాలయంలో సీఐ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నేరాల నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తామన్నారు. ముఖ్యమైన ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెడతామని చెప్పారు. నేరాల నియంత్రణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు అయి వారి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. తమ డివిజన్ పరిధిలో రాత్రి వేళ గస్తీ మరింత

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

## ఆదాయం వనరులపై అధికారులతో సీఎం సమీక్ష

నెలల మధ్య 2640 మెట్రిక్ టన్నుల విక్రయానికి ప్రణాళిక సిద్ధంచేశామన్నారు. ఎర్రచందనం విక్రయంలో అత్యంత పారదర్శక విధానాలు పాటించాలన్నారు. గ్రేడింగ్‌లో థర్డ్‌పార్టీచేత కూడా పరిశీలన చేయించాలన్నారు.

## యూపీఎస్సీ పోటీ పరీక్షలకు ఏర్పాట్లు

సంబంధిత శాఖలకు ఆదేశించారు. ఇన్విజిలేటర్లకు కూడా పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ అనుమతి వుండదని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు . ఈ పరీక్షకు ఎలాంటి లోపాలు తలెత్తకుండా పారదర్శకంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

ఈ సమావేశంలో యూపీఎస్సీ అధికారులు, జీవిఎంసి, పోలీస్, మెడికల్, ఈపిడిసిఎల్ వివిధ కాలేజీ ల లైజనింగ్ ఆఫీసర్లు, రెవెన్యూ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నీటీ తొట్టెలలో గణేశ నిమజ్జనం : జీవీఎంసీ ప్రయోగం

తెలిపారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్ పి. సింహాచలం, ఏసిపి ఐ.వి. రమణ మూర్తి, కార్యనిర్వాహక ఇంజనీర్ ప్రసాద్ బాబు, ఎఎంఓహెచ్ డాక్టర్ రాజేష్, ఇతర జివిఎంసి సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రులు- సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 5 వరకూ

20 వేల టిక్కెట్లు ఆన్ లైన్ లో ఉంచామన్నారు. భక్తులకు సాంబారు, పెరుగన్నం, బెల్లంపొంగలి అందిస్తామన్నారు. గతంలో మాదిరిగానే నగరోత్సవం నిర్వహిస్తామని ఈవో తెలిపారు.

భవానీ భక్తులు దర్శనాలకు మాత్రమే రావాలని, భవానీల మాల వితరణకు అవకాశం లేదన్నారు. వాటర్ ప్యాకెట్స్ బదులు ఆర్వో వాటర్ పాయింట్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతేడాది 9.50 కోట్లు ఆదాయం రాగా 3 కోట్లు ఖర్చయ్యిందని, ఈ ఏడాది 15 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నామన్నారు. సౌకర్యాలు పెంచుతున్న నేపథ్యంలో 5 కోట్లు ఖర్చవుతుందని భావిస్తున్నామన్నారు. 21 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచుతున్నట్లు ఈవో వెల్లడించారు.

## ఏయూతో అమెరికాకు చెందిన ఏసిఐఆర్ ఎంఓయూ

సంబంధించిన కార్యక్రమాలు సంయుక్తంగా చేపట్టడం జరుగుతుంది.

కార్యక్రమంలో ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు, అమెరికన్ కాన్సులేట్ ప్రతినిధి జోయ్ క్రిష్టోఫర్ తదితరులు పాల్గొన్నారు.

## వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ సీఐగా కూన దుర్గాప్రసాద్

ముమ్మరం చేస్తామన్నారు.

ప్రజలను మరింత అప్రమత్తం చేస్తామని చెప్పారు. నగర పోలీస్ కమీషనర్ సీహెచ్. శ్రీకాంత్ ఆదేశాల మేరకు తన శక్తి వంచన లేకుండా నేరాల నియంత్రణకు కృషి చేస్తానని సీఐ దుర్గాప్రసాద్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పలువురు ఎస్ఐలు దుర్గాప్రసాద్ కు పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## డివిజనల్ పి.ఆర్. ఓ గా రాములుకు పదోన్నతి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ పౌర సంబంధాల అధికారి పండు రాములుకు పాడేరు డివిజనల్ పౌర సంబంధాల అధికారిగా పదోన్నతి కల్పిస్తూ సమాచార శాఖ కమీషనర్ ఆగస్టు 29వ తేదీన ఉతర్వులు జారీచేశారు. ఈమేరకు గురువారం ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లా,జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో డివిజనల్ పౌర సంబంధాల అధికారి గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటికే సహాయ ప్రాజెక్ట్ అధికారి (పబ్లిసిటీ)గా అదనపు భాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2007 నుండి 2012 శ్రీకాకుళం జిల్లాలో ఎపిఆర్వోగాను 2012 నుండి 2016వరకు ఐటిడిఎలో డి.ఎస్. ఓ గా డిప్యుటేషన్ పై విధులు నిర్వహించారు.2017లో విజయనగరం లో ఎ పి అర్ ఓ పనిచేశారు.2018 నుండి ఇప్పటివరకు పాడేరులో సహాయ పౌర సంంధాల అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఆయన పదోన్నతి పొందారు. డి పి అర్ ఓ పి.గోవిందరాజులు, ఎ ఈ పిల్లా శ్రీనివాసరావు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణా రీసైక్లింగ్ పై టీడీపీ ఆధ్వర్యంలో నిరసన



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** పేదలకు పంపిణీ చేయవలసిన రేషన్ బియ్యం ను వైసీపీ నాయకులు ఇతర దేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారనీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం ,నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు. ముందుగా స్థానిక గంటస్థంబం వద్ద. పేదలకు ఇవ్వవలసిన ఉచిత బియ్యం ఇవ్వాలనినినాదాలు చేసారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ గా నినాదాలు చేసుకుంటూ వెళ్లి ఎమ్మార్వో కె.వేణుగోపాల్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ నిరుపేదలకు చెందవలసిన రేషన్ బియ్యం వైకాపా నాయకులు పక్క తోవ పట్టిస్తున్నారనీ దాంతో పేదలకు చెందవలసిన బియ్యం వారికి అందకపోవడంతో వాళ్ళు చాలా ఇబ్బందులు పడుతున్నారనీ చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, భీమిలి రూరల్ పార్టీ అధ్యక్షులు డిఏఎన్ రాజు , రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి , విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పిట్టా సురేష్ , రెండు వార్డ్ అధ్యక్షులు బడిగంట నీలకంఠం నాలుగవ వార్డ్ అధ్యక్షులు పాసి నర్సింగ్ రావు, సత్యనారాయణ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి , గోడి అరుణ, సోడిపల్లి జయశంకర్ సాయి నియోజకవర్గ రైతు విభాగ ఉపాధ్యక్షులు కనకల సూరిబాబు, చిలక నర్సింగరావు, భీమిలి మండల తెలుగు యువత (అధ్యక్షులు కంటుబొగత సత్తిబాబు, గరికిన ఎల్లయ్య (కింగ్ )ఎస్ గణేష్ రెడ్డి పెంటపల్లి యోగేశ్వరరావు మారోజు సంజీవ్ కుమార్,కొక్కిరి అప్పన్న, కనకల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లు అంతా బాధ్యతా యుతంగా పనిచేయాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మండలం పరిధిలో గల వివిధ గ్రామ పంచాయతీలలో ఇటీవల కాలీ అయిన గ్రామ వాలంటీర్లు స్థానాలలో మండల అభివృద్ధి అధికారిచే నూతనంగా నియామకం కాబడిన వాలంటీర్లు అందరికీ గురువారం స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతులు మీదుగా ఆయన క్యాంప్ కార్యాలయంలో మండల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు సమక్షంలో నియామక ఉత్తర్వులు గ్రామాల వారీగా నూతన వాలంటీర్లకు అందజేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నూతన వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ మీరంతా ఒక గొప్ప బాధ్యతను స్వీకరిస్తున్నారు అని, మీ అందరూ విధులను సక్రమంగా నిర్వహించేందుకు సన్నద్ధం అవ్వాలి అని మీకు కేటాయించిన క్లస్టర్ పరిధిలో గల ప్రతీ కుటుంభానికి చేరువ కావాలని, వారందరి సమస్యలను, ప్రతీ అవసరాన్ని గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా సచివాలయం ఉద్యోగులతో సమన్వయం చేసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల ఎంపిడివో, ఈఓపిఆర్డి, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, నూతన వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# జనసేనతో పొత్తు లేదు: జీవీఎల్



భారతీయ జనతాపార్టీతో జనసేన పార్టీకున్న విభేదాలు మరోసారి బహిర్గత మయ్యాయి. ఇద్దరూ మిత్రపక్షంగా కొనసాగుతున్నప్పటికీ తిరుపతి లోక్‌సభకు జరిగిన ఉప ఎన్నిక తర్వాత ఇరుపార్టీల మధ్య దూరం పెరిగింది. ఈ విషయమై జనసేనాని పవన్ కల్యాణ్ స్వయంగా స్పందించారు. కరోనా వల్ల తమ మధ్య భౌతిక దూరం పెరిగిందని, కరోనా తగ్గగానే తమ మధ్య దూరం కూడా తగ్గుతుందని వ్యాఖ్యానించారు. అంటే కరోనా తగ్గేది లేదు.. జనసేన, బీజేపీ మధ్య సఖ్యత కుదిరేదీ లేదు అనే విషయాన్ని పవన్ నర్మగర్భంగా చెప్పారని విశ్లేషకులు చెబుతున్నారు.

175 సీట్లలో పోటీకి సిద్ధపడుతున్న బీజేపీ బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు తాము రాబోయే ఎన్నికల్లో 175 సీట్లలోను పోటీచేస్తున్నామని ప్రకటించారు. అంటే జనసేనతో పొత్తు లేదనే విషయాన్ని ఆయన పరోక్షంగా తెలిపారు. ఈ రెండు పార్టీల మధ్య సఖ్యత ఉండివుంటే ఆయన ఈ ప్రకటన చేసివుండేవారు కాదు. అంతేకాదు ప్రధాని భీమవరం పర్యటన, అంతకుముందు రాజమండ్రిలో జేపీ నడ్డా గోదావరి గర్జన, అమరావతి గ్రామాల్లో పాదయాత్ర తదితర కార్యక్రమాలకు బీజేపీ జనసేనకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. సొంతంగానే ఆయా కార్యక్రమాలు చేపట్టింది.

దూరం జరుగుతున్న పవన్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీతో బీజేపీ నేతలు పలువురు సఖ్యతగా మెలుగుతున్నారనే ఉద్దేశంతో ఉన్న పవన్ కల్యాణ్ ఆ పార్టీకి క్రమేణా దూరం జరగడం ప్రారంభించారు. ఈ ఒక్క కారణమే కాకుండా బయటకు తెలియని పలు కారణాలు కూడా దూరం పెరగడానికి కారణమయ్యాయి. వాస్తవానికి బీజేపీకి 175 నియోజకవర్గాల్లో కనీసం మంచి పేరున్న అభ్యర్థులే లేరు. జనసేనే గట్టి అభ్యర్థుల కోసం నానా తిప్పలు పడుతోంది. అటువంటిది బీజేపీ ఏకంగా 175 స్థానాల్లో అభ్యర్థులను బరిలోకి దింపుతామంటూ గర్జించడం హాస్యాస్పదంగా ఉందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

అధిష్టానం చెప్పిందే చివరి నిర్ణయం జీవీఎల్ నరసింహారావు చెప్పినా, సోము వీర్రాజు చెప్పినా, ఎవరు చెప్పినా అది అధికారికం కాబోదు. ఏ ప్రకటనైనా, ఏ కీలక నిర్ణయమైనా ఢిల్లీ అధిష్టానం నుంచి వెలువడుతుంది. ఇరు పార్టీల మధ్య దూరం పెరిగిపోతున్న కీలకమైన తరుణంలో, ఎన్డీయే నుంచి కీలకమైన మిత్రపక్షాలన్నీ బయటకు వెళ్లిపోతున్న తరుణంలో ఆ పార్టీ జనసేనను దూరం చేసుకుంటుందా? లేదా? అనేదానిపై స్పష్టత రావాలంటే కొద్దికాలం వేచిచూడక తప్పదు.

# స్కిల్ హబ్‌లలో ఉచిత ఉపాధి శిక్షణలు

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పాడేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో స్కిల్ హబ్ లు ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ జిల్లా అధికారి డా. పి .రోహిణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్కిల్ హబ్ ల ఏర్పాటులో భాగంగా పాడేరు స్కిల్ హబ్ లో 30 మంది నిరుద్యోగ యువతకు డాటా ఎంట్రీ ఆపరేటర్ (కంప్యూటర్) కోర్సులో, రంపచోడవరం స్కిల్ హబ్ లో 30 మంది యువతకు జనరల్ డ్యూటీ అసిస్టెంట్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. కంప్యూటర్ కోర్సులో శిక్షణకు డిగ్రీ పాసై, 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన యువతీ యువకులు, జనరల్ డ్యూటీ అసిస్టెంట్ కోర్సులో శిక్షణకు పది, ఇంటర్మీడియేట్ ఉత్తీర్ణులైన యువతీ,యువకులు అర్హులని తెలిపారు. ఈ నెల ఆ 12 వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఈ శిక్షణకు ఆసక్తి, అర్హతలు గల యువతీ యువకులు ఈ నెల ఐదవ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. జనరల్ డ్యూటీ అసిస్టెంట్ కోర్సులో శిక్షణ పొందగోరు వారు ఈ నెల ఐదవ తేదీ లోగా 81796-13081, 83318-90681 నంబర్లలో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, కంప్యూటర్ కోర్సులో శిక్షణ పొందగోరు వారు ఈ నెల ఐదవ తేదీ లోగా 90147-67230, 63026-36174 నంబర్లలో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని డా. రోహిణి వివవరించారు. ఈ శిక్షణ హబ్ లలో శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆమె స్పష్టం చేశారు.

# 56వ7వ నిరాహారదీక్షలో పాల్గొన్న ఎస్ఎంఎస్ 2 కార్మికులు




567 వ రోజు రిలే నిరాహారదీక్షలు లో పాల్గొన్న ఎస్ఎంఎస్ 2 కార్మికులు. ఈ సమావేశంలో పోరాట కమిటీ సభ్యులు డి ఆదినారాయణ, వరసా ల శ్రీనివాస రావు, N, రామారావు, బి, అప్పారావు. k.పరంధామయ్య గుమ్మడి నరేంద్ర పైడా రమణమూర్తి. సాయి. మరిడీయ్య, వరప్రసాద్. కోరాడ వెంకట్రావు. గంటల శ్రీను. దాసరి శ్రీను, పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయించాలని, పూర్తి సామర్థ్యంతో ఉత్పత్తిని తీసేందుకు కావలసిన రా మెటీరియల్ త్వరితగతిన సమకూర్చాలని డిమాండ్ చేశారు.

స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు గడిచినా నేటికీ కోట్లాది మందికి ఒక్క పూట కూడా పౌష్టికాహారం లేకుండా అక పక్క బ్రతుకులు సాగిస్తుంటే, దేశంలో అనేక గ్రామాలు డోలీల పై ప్రసవ వేదనతో ప్రాణాలు కోల్పోతుంటే రహదారి సౌకర్యం కూడా కల్పించలేని కేంద్ర ప్రభుత్వం గుజరాత్ కు చెందిన కేవలం ఆరు సంవత్సరాల్లో ప్రపంచ కుబేరులల్లో మూడో స్థానానికి ఎగబాకా డ ని గొప్పలు చెప్పుకోవడం చారిత్రాత్మక తప్పిదం అన్నారు. దేశ యావత్ సంపదను ఒక ముట్ట చెప్పితే సంపన్నుడు కాక ఇంకేం అవుతాడు అన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలు నెలకొల్పడం లో ఎందరో మహనీయుల త్యాగాలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక వ్యక్తిని కుబేరుని చేయడానికి లక్షలాది మందిని దారిద్ర రేఖకు దిగువన నడుపుతున్నారని ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు లో అనేక సమస్యలు రాజ్యమేలుతుందని కేంద్రం ప్లాంట్ ను మొత్తంగా అమ్మాయిలని ప్రయత్నం చేస్తుంటే, కొందరు అధికారులు దోచుకునే పనిలోపడ్డ పడ్డారని ప్లాంట్ పట్ల అంకిత భావంతో పనిచేసే కొందరు అధికారుల పట్ల ఉన్నత యాజమాన్యం ఉదాసీనంగా వ్యవహరించడం దుర్భాషలాడటం నిందించడం పరిపాటిగా మారింది అన్నారు ERP విభాగం నిర్లిప్తత వలన కోట్లాది రూపాయలు సేల్స్ కు అంతరాయం కలుగుతుంది, ఏళ్ల తరబడి స్టోర్ లో నిర్మాణం కోసం. ఎక్స్టెన్షన్ కోసం కొనుగోలు చేసిన సుమారు 2500 mt, మెట్రిక్ టన్నుల structuralsకు ERP విభాగం code జనరేట్ చేయడంలో కాలయాపన వలన అమ్మేందుకు వీలు పడటం లేదని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ERP ప్రక్షాళన చేయాలని కార్మికులు కోరుతున్నారు. 15 సంవత్సరాలుగా స్టోర్స్ లో ఉండిపోయిన ఈ మెటీరియల్ అమ్మితే సుమారు పది కోట్ల రూపాయలు సమకూరుతుందని తెలిసిన కొందరు అధికారులు వ్యవహార శైలి వల్ల నష్టాలకు కారణం అవుతుంది అన్నారు.

పంచాంగం

శుక్రవారం 2-9-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్ష రుతువు
భాద్రపద మాసం

తిథి : శు. షష్టి మ. 01.52
నక్షత్రం : విశాఖ రా. 11.44
వర్జ్యం : రా. 03.35 ల 05.07 వ



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607

## గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమానికి విశేష ఆదరణ



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 13 వ వార్డు ఆరిలోవ శ్రీకాంత్ నగర్ , లక్ష్మీనగర్ ప్రాంతాలలో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమాన్ని 13 వ వార్డు స్థానిక కార్పొరేటర్ కెల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి ఎమ్ ఆర్ డి ఏ చైర్పర్సన్, విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల పాల్గొన్నారు . అనంతరం గడప గడపకూ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు ముఖ్యమంత్రి పాలనలో అభివృద్ధి జరగడంతో విజయనిర్మల కు గడపగడపకు విశేష ఆదరణ లభించింది. స్థానికులు తెలిపిన సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పనులను చేయిస్తామని హామీ ఇచ్చారు . ఆమెతో పాటు వైసీపీ నాయకులు , పలు సంబంధిత జీవీఎంసీ అధికారులు , సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్పొరేటర్ రోహిణి జన్మదిన వేడుకలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** వంశీకృష్ణ యువసేన అధ్యక్షులు ధూళి రఘు ఆధ్వర్యంలో 12 వార్డు కార్పొరేటర్ జీవీఎంసీ విప్ అక్కరమాని రోహిణీరామన్ జన్మదిన వేడుకలు పెదగదిలి , ధూళి రఘు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును నాయకులు, కార్యకర్తలు మధ్య కార్పొరేటర్ రోహిణి కట్ చేశారు . అనంతరం ధూళి రఘు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . కార్పొరేటర్ మాట్లాడుతూ నా జన్మదిన వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించిన ధూళి రఘు కు కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో 12వ వార్డు అధ్యక్షులు కన్నేటి సుబ్బారెడ్డి, రాష్ట్ర సేవాదల్ ప్రధాన కార్యదర్శి సత్తి మందా రెడ్డి, బొట్ట కనకరాజు, రొంగలి శ్రీను, నక్కా శ్రీను, స్థానిక శ్రీ కృష్ణ యువజన సంఘ అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, సంఘము సభ్యులు, మీడియా మిత్రులు, ఆర్ పి లు, కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆరిలోవ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన క్రైమ్ డి సి పి నాగన్న



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఆరిలోవ పోలీస్ స్టేషన్ ను గురువారం విశాఖపట్నం క్రైం డీసీపీ నాగన్న . ఆరిలోవ క్రైమ్ పరిధిలో ఉన్న వివిధ కేసు లలో భాగంగా సందర్శించారు . ప్రజలను వివిధ రకాలుగా మోసగిస్తూ ద్విచక్ర వాహనాలు దొంగతనాలు, పలు నేరాలు చేస్తూ పరార అయిన వారిని చాకచక్యంగా ఆరిలోవ పోలీసులు పట్టుకున్న సందర్భంగా వారిని అభినందించారు.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 2-9-2022


## లివినాయకుడి జీవితం నుంచి మనం నేర్చుకోవాల్సిన 5 ముఖ్యమైన విషయాలు

వినాయకుడు అంటే విఘ్నేశ్వరుడు. అంటే.. మనం ఏ పని చేయ తలపెట్టినా.. ముందు వినాయకున్ని పూజిస్తే మనకు ఆ పనిలో ఎలాంటి అవరోధాలు ఏర్పడవన్నమాట. అందుకనే ఎప్పుడూ తొలి పూజ వినాయకుడికే చేస్తారు. అయితే వినాయకుడి జీవితం నుంచి మనం ఓ 5 ముఖ్యమైన విషయాలను ప్రేరణగా తీసుకుని వాటిని మనం మన నిత్య జీవితంలో పాటించవచ్చు.

**1. విధి నిర్వహణే ముందు**

పార్వతి గణేషుడి బొమ్మను తయారు చేసి దానికి ప్రాణం పోసి తన ఇంటికి ఆయన్ను కాపలా ఉంచి స్నానానికి వెళ్తుంది కదా. అప్పుడు శివుడు ఇంటికి వచ్చి లోపలికి వెళ్లబోతే గణేషుడు అడ్డుకుంటాడు. శివుడు తాను ఫలానా అని చెప్పినా గణేషుడు వినడు. తన కర్తవ్యం ఇంట్లోకి ఎవరినీ రాకుండా చూసుకోవాలి. అదే విషయం పార్వతి కూడా వినాయకుడికి చెబుతుంది. కనుకనే సాక్షాత్తూ శివుడే వచ్చినా సరేజ్ఞా% గణేషుడు తన ప్రాణాలు పోయినా విధి నిర్వహణను పూర్తి చేసి తీరుతాడు. ఆయనలో ఉన్న ఆ గుణాన్ని నిజంగా మనం కూడా అలవాటు చేసుకుంటే లక్ష్యసాధనలో, కెరీర్‌లో మనం దూసుకెళ్లవచ్చు.

**2. తల్లిదండ్రుల కన్నా ఎవరూ ఎక్కువ కాదు**

గణేషుడు, కుమారస్వామిలలో ఎవరిని గణాధిపతిగా చేయాలని ఆలోచిస్తూ శివపార్వతులు వారికి ఒక పరీక్ష పెడతారు. వారిద్దరిలో ఎవరు ముందుగా ముల్లోకాల్లో ఉన్న పుణ్య క్షేత్రాలను చుట్టి వస్తారో వారే గణాధిపతి అంటారు. దీంతో కుమారస్వామి వెంటనే తన నెమలి వాహనంపై యాత్రలకు బయల్దేరతాడు. కానీ గణేషుడు మాత్రం తల్లిదండ్రులైన శివపార్వతులనే దేవుళ్లుగా భావించి వారి చుట్టూ 3 ప్రదక్షిణలు చేసి గణాధిపతి అవుతాడు. నిజంగా సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను దైవంగా భావించి జాగ్రత్తగా చూసుకోవాలనే విషయాన్ని మనకు గణేషుడి జీవితంలో జరిగిన ఈ సంఘటన చెబుతుంది.

**3. తప్పుచేసిన వారిని క్షమించడం**

వినాయకుడు ఒకసారి సుష్టుగా భోజనం చేసి ఆపసోపాలు పడుతూ వెళ్తుంటే అతన్ని చూసి చంద్రుడు నవ్వుతాడు. దీంతో వినాయకుడు కోపోద్రిక్తుడై చంద్రున్ని ఆకాశంలో నుంచి పూర్తిగా కనిపించకుండాపొమ్మని చెప్పి శాపం పెడతాడు. అయితే వెంటనే తన తప్పు తెలుసుకున్న గణేషుడు చంద్రుడికి ఆ శాపం నుంచి విముక్తి కలిగిస్తూ కేవలం ఒక్క రోజు మాత్రమే కనిపించకుండా పొమ్మని శాపాన్ని మారుస్తాడు. అలా ఎవరు ఏ తప్పు చేసినా క్షమించమని మనకు వినాయకుడి జీవితం చెబుతుంది.

**4. చేపట్టిన పనిని వెంటనే పూర్తి చేయడం**

వేద వ్యాసుడు చెప్పిన మహాభారతాన్ని వినాయకుడు తాళపత్ర గ్రంథాలపై రాశాడన్న సంగతి తెలిసిందే. అయితే తాను ఆ పురాణం మొత్తాన్ని చెప్పడం పూర్తి చేసే వరకు మధ్యలో ఆగకూడదని వ్యాసుడు చెబుతాడు. దీంతో వినాయకుడు మధ్యలో కనీసం విశ్రాంతి అయినా లేకుండా నిరంతరాయంగా అలా మహాభారత గ్రంథాన్ని వ్యాసుడు చెప్పింది చెప్పినట్లుగా రాస్తూనే ఉంటాడు. ఓ దశలో గ్రంథం రాసేందుకు ఉపయోగించే ఘంటం (పెన్ను లాంటిది) విరుగుతుంది. అయినా గణేషుడు తన దంతాల్లోంచి ఒక దాన్ని విరిచి గ్రంథం రాయడం పూర్తి చేస్తాడు. కానీ మధ్యలో ఆగడు. దీన్ని బట్టి మనకు తెలుస్తుందేమిటంటే.. ఏ పనిచేపట్టినా, ఎన్ని అవరోధాలు వచ్చినా వెంటనే ఆ పనిని పూర్తి చేయాలి. మధ్యలో ఆగకూడదన్నమాట..! చేపట్టిన పనిని చాలా త్వరగా పూర్తి చేయాలన్నమాట..!

**5. ఆత్మ గౌరవం**

ఒకసారి శ్రీమహావిష్ణువు ఇంట్లో జరిగే శుభ కార్యానికి దేవతలందరూ వెళ్తారు. స్వర్గలోకానికి గణేషున్ని కాపలా ఉంచి అందరూ వెళ్తారు. అయితే వినాయకుడి ఆకారం తమకు నచ్చనందునే ఆయన్ను అక్కడ ఉంచి వారు వెళ్లిపోయారన్న సంగతి గణేషుడికి తెలుస్తుంది. దీంతో దేవతలకు ఎలాగైనా గుణపాఠం చెప్పాలనుకున్న గణేషుడు వారు వెళ్లే దారిలో అన్నీ గుంతలు ఏర్పడేలా చేయమని మూషికాన్ని ఆదేశిస్తాడు. మూషికం దేవతలు వెళ్లే దారినంతా తవ్వి గుంతలమయం చేస్తుంది. దీంతో ఆ దారిలో వెళ్తున్న దేవతల రథం ఒకటి ఒక గుంతలో దిగబడుతుంది. వారు ఎంత ప్రయత్నించినా ఆ రథాన్ని బయటకు లాగలేకపోతారు. అటుగా వెళ్తున్న ఓ రైతును పిలిచి సహాయం చేయమంటారు. అతను వచ్చి గణేషున్ని ప్రార్థించి ఒక్క ఉదుటున గుంతలో దిగబడి ఉన్న రథాన్ని బయటకు లాగుతాడు. దాంతో దేవతలు ఆశ్చర్యపోతారు.

వినాయకుడు అన్ని అవరోధాలను తొలగించే దైవం కనుక ఆయన్ను ప్రార్థించి రథాన్ని లాగానని రైతు చెప్పగానే దేవతలు సిగ్గుతో తలదించుకుంటారు. వారు చేసిన తప్పు వారికి అర్థమవుతుంది. దీంతో వినాయకుడి వద్దకు వెళ్లి క్షమాపణలు కోరతారు. అయితే దేవతలు అందరూ తన ఆకారం పట్ల అయిష్టతను ప్రదర్శించినా వినాయకుడు మాత్రం అందుకు ఏమీ బాధపడకుండా ఆత్మ గౌరవంతో అలా వ్యవహరించడం.. మనకూ ఆదర్శనీయమే. ఆయనలోని ఆ గుణాన్ని కూడా మనమూ అనుసరించాల్సిందే. ఎవరేమన్నా..

ఏ పరిస్థితిలోనైనా ఆత్మ గౌరవాన్ని మనం కోల్పోకూడదని వినాయకుడి జీవితంలో జరిగిన ఆ సంఘటన మనకు ఆ సత్యాన్ని తెలియజేస్తుంది..!

## నీటి తొట్టెలో వినాయక ప్రతిమను నిమజ్జనం చేసిన నగర మేయర్ దంపతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా జల కాలుష్యాన్ని తగ్గించేందుకు జివిఎంసి యంత్రాంగం చేస్తున్న ఈ ప్రయత్నంలో భాగంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నీటి తొట్టెలో తమ ఇంటిలోని పూజలందుకున్న వినాయక ప్రతిమను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి 12వ వార్డు పరిధిలోని పెద్ద గదిలి శివాలయం వీధిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విఘ్నములకు అధిపతి వినాయకుని పూజించిన తర్వాతే ప్రతి పనిలో నిమగ్నం అవ్వాలని, ఆ స్వామిని పూజించిన తర్వాత ఏ పని తలపెట్టినను ఎటువంటి విఘ్నములు లేకుండా ఆ పనులు పూర్తవుతాయని అందుకు తొలి పూజ ఆయనకు చేస్తామని తెలిపారు. పార్వతీ పరమేశ్వరుల ముద్దుల తనయుడు సిద్ధి, బుద్ధిలోనూ ఉత్తముడు అయిన విఘ్నేశ్వరుని సేవించిన ఎడల మనకున్న అడ్డంకులన్నీ తొలగిపోతాయని ఆమె తెలిపారు.

నగరాభివృద్ధిలోనూ ఆ స్వామి ఆశీస్సులతో మొదలు పెట్టే ప్రతి పని ఇప్పటి వరకు పూర్తి అవుతున్నాయని, ఆ స్వామి చల్లని చూపులు నగర ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు మేయర్ తెలిపారు.

## నాలుగో వార్డ్ చేపలుప్పాడలో ఆకట్టుకుంటున్న అన్న క్యాంటీన్ వినాయక మండపం






**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ నాలుగో వార్డ్ పరిధి చేపలుప్పాడ లో వినాయక ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ మండపం అందర్నీ ఆకట్టుకుంటుంది. చేపలుప్పాడ మాజీ సర్పంచ్ కారి అప్పారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు చీపుళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక సరదా యూత్ బాయ్స్ ఈ మండపాన్ని అచ్చు అన్న క్యాంటీన్ మాదిరిగా ఏర్పాటు చేశారు. అంతేకాకుండా మండపానికి వచ్చిన భక్తులకు సుమారు వెయ్యి మందికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం , రాత్రి భోజనాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జీవీఎంసీ నాలుగో వార్డ్ టిడిపి అధ్యక్షుడు, భీమిలిమండలం మాజీ ఎంపీపీ పాసి నర్సింగరావు, తెలుగు యువత నియోజవర్గ ఉపాధ్యక్షుడు పాసి త్రినాధ్ కుమార్ హాజరై గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న క్యాంటీన్లో అల్పాహారం, భోజనాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక ఉత్సవ నవరాత్రుల సందర్భంగా ఆధ్యాత్మిక తో పాటు పేదలకు తొమ్మిది రోజులపాటు అల్పాహారం భోజనాలను ఉచితంగా పంపిణీ చేయాలని చేపలుప్పాడ నాయకులు యువకులు తీసుకున్న నిర్ణయం హర్షనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేపలుప్పాడు మాజీ సర్పంచులు కారి అప్పారావు, మైలపల్లి రాము, మాజీ ఎంపీటీసీ సభ్యులు చీపుల్ల శ్రీనివాసరావు, కారి రాములు, గ్రామ పెద్దలు,నాయకులు, యువకులు, పిల్లలు భక్తులు ,పాల్గొన్నారు. బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ధోని నాగరాజు, జనసేన నాయకులు ఉమ్మడి రాజు తదితరులు, అన్న క్యాంటీన్ మండపాన్ని సందర్శించి ఉచిత అన్నదానం చేస్తున్న వారిని అభినందించారు.

## వాడవాడలా గణపతి పూజలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలంలో బుధవారం వాడవాడలా గణపతి పూజలు ఘనంగా నిర్వహించారు. పరవాడ లో వినాయకుని ఆలయం వద్ద మాజీ సర్పంచ్, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు దంపతులు తొలి పూజ చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వినాయకుని దర్శనం చేసుకున్నారు. ఆలయం వద్ద యంగ్ మెన్స్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన ఉచిత ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పోతల అప్పలనాయుడు, చుక్క రవికుమార్, ద్వారపూడి శ్రీనివాసరావు, పరవాడ జగదీశ్వరరావు, గండి సన్యాసిరావు,పైల నాయుడు, పండు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఆహార భద్రత చట్టాన్ని అమలు చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలమేరకు, మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జీ పీలా గోవింద సత్యనారాయణ సూచనల మేరకు పట్టణంలో కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇస్తున్న ఉచిత రేషన్ ను వైకాపా ప్రభుత్వం నిలిపివేయడాన్ని నిరసిస్తూ అనకాపల్లి తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. పట్టణంలోని నెహ్రూ చౌక్ జంక్షన్ నుండి తెలుగుదేశం కార్యకర్తలు ర్యాలీగా గురువారం ఆర్డిఓ కార్యాలయానికి చేరుకునీ నిరసన తెలిపారు . అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యాలయం ఏవో కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం కేంద్రం ఇస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుందని ఆరోపించారు.5నెలలుగా కేంద్రం ఇస్తున్న ఉచిత బియ్యం ఏమయ్యాయని ప్రశ్నించారు. పేదల కడుపు నిండడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి ఇష్టం లేకే ఇలా చేస్తున్నారని ఆరోపించారు రాష్ట్రంలో ఆహార భద్రత చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, రాష్ట్ర పార్టీ కార్యదర్శి కొట్ని బాలాజీ, అర్బన్ జిల్లా కార్యదర్శి పొలారపు త్రినాధ్,రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్, రాష్ట్ర నాయకులు సురె సతీష్,జిల్లా నాయకులు మువ్వల అప్పల నాయుడు పేట్ల రాజు, దాడి జగన్, పచ్చికురా రాము, ఆకుల నానాజీ, మారిశెట్టి శంకరరావు, ఏది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పథకానికి జగన్ ప్రభుత్వం మొండి చెయ్యి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగన్ రెడ్డి ప్రభుత్వం చేయూత పథకానికి ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకు కొత్తగా పలు నిబంధనలను తీసుకువచ్చిందని అనకాపల్లి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. గత రెండు వి డతల్లో లేని నిబంధనలను ఈసారి అమలు చేస్తుందని దీంతో జిల్లాలో 10 శాతం మందికి ఈ పథకానికి దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని వెంకటరావు తెలిపారు. చేయూత లబ్ధిదారులు బియ్యం కార్డులో సభ్యులుగా ఉన్న వారిలో ఎవరి పేరు మీదైనా 1000 స్థలంలో సొంత ఇల్లు ఉంటే ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు అనర్హులని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసిందని ఇంకా సంవత్సరంలో ఏ ఒక్క నెలలో అయినా విద్యుత్ వినియోగం 300 యూనిట్లు దాటిన కుటుంబ సభ్యులలో ఎవరైనా ఆదాయం పన్ను చెల్లించిన చేయూతకు దూరమైనట్టేనని, ఆశా వర్కర్లు హెూంగార్డులు అంగన్వాడి కార్యకర్తలు అంగన్వాడీ సహాయకులు గ్రామీణ ప్రాంతంలో నెలకు 10,000 పట్టణ ప్రాంతంలో నెలకు 12000 మించి ఆదాయం ఉన్నవారు ప్రభుత్వ రంగ సంస్థల తాత్కాలిక భృతిపై పనిచేసే ఉద్యోగులు కూడా చేయూత పథకం పొందేందుకు అనర్హులు మిత్ర సాంకేత సమస్యలను ఈ పథకం కింద లబ్ధి పొందే వీలు లేదని కొత్త నిబంధనలు అమలు చేయడం వల్ల జిల్లాలో 8450 మంది చేయూత పథకానికి అనర్హులుగా పేర్కొంటూ గ్రామ వార్డు సచివాలయంలకు లబ్ధిదారుల జాబితాను పంపినట్లుగా విశ్వసనీయంగా తెలుస్తుందని వెంకటరావు అన్నారు. అధికారంలోకి రావడానికి ఆచర సాధ్యం కానీ హామీలను ఇచ్చి ఇప్పుడు లబ్ధిదారులకు మొండి చేయి చూపుతూ పేదలకు తీరని అన్యాయం చేస్తున్నారని వెంకటరావు వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. విశాఖ ఉమ్మడి జిల్లాలో మొదటి సంవత్సరం 2,10,405 మందికి రెండవ సంవత్సరం 2,17,196 మందికి కొత్తగా ఏర్పాటు అయిన అనకాపల్లి జిల్లాలో 98,321 ఉన్నారని వీరిలో 88,567 మంది గ్రామీణ ప్రాంతంలో 4,471 మంది అనకాపల్లి అర్బన్ లో 2,861 మంది నర్సీపట్నం మున్సిపాలిటీలో 2,422 మంది ఎలమంచిలి మున్సిపాలిటీలో లబ్ధిదారులుగా ఉన్నారని వీరికి సెప్టెంబర్ నెలలో చేయూత పథకానికి ఎదురుచూస్తున్నారని వెంకటరావు అన్నారు.

## వినాయక చతుర్థి మొహత్సవాల్లో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం (జగన్ )



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 87 వార్డు లో వీధి వీధిలో వినాయక చతుర్థి మొహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వార్డు పరిధి వడ్లపూడి, కణితి గవర వీధి,లక్ష్మి పురం, దుగ్గపు వాని పాలెం,అప్పికొండ కాలనీ,కాశీ పాలెం,ఎన్టీఆర్ నగర్, బసవతారక నగర్, పాత వడ్లపూడి, కాలనిల్లో వినాయకుని మండపాలు వార్డు కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొని సందర్శించి దర్శనం చేసుకున్నారు. ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ అధ్యక్షులు రాజన్ రాజు, అప్పలరాజు, గోవిందా, సత్తిబాబు, రాము, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### మొట్టమొదటిసారిగా సితారతో కలిసి టీవీషోలో కనిపించనున్న సూపర్‌స్టార్ మహేష్‌బాబు: ఈ ఆదివారం రాత్రి 9 గంటలకు 'జీ తెలుగు' డాన్స్ ఇండియా డాన్స్‌లో సందడి చేయనున్న తండ్రి కూతుర్ల జంట

**ఇండియా, (విశాఖ సమాచారమ్):** అద్భుతమైన రియాలిటీ షోస్‌తో ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న జీ తెలుగు ఇటీవలే డాన్స్ ఇండియా డాన్స్- తెలుగు మొదటి సిరీస్ ప్రారంభించిన విషయం తెలిసిందే. రెండు బ్లాక్ బస్టర్ లాంచ్ ఎపిసోడ్స్ ద్వారా 10 కంటెస్టెంట్ జోడీలను వీక్షకులకు పరిచయం చేసిన ఛానల్, ఇప్పుడు కాంపిటీషన్ ఫేస్‌ను మునుపెన్నడూలేని విధంగా ప్రారంభించనుంది. సూపర్‌స్టార్ మహేష్ బాబు కాంపిటీషన్ ఫేస్‌ను 'ఫ్లాగ్ ఆఫ్' చేయబోతుండగా, తన కూతురు సితారతో కలిసి మొదటిసారి ఒక రియాలిటీ షోలో కనిపించనున్నారు. కంటెస్టెంట్స్ యొక్క మైమరపించే ప్రదర్శనలతో పాటు మహేష్-సితారలు యాంకర్స్ మరియు జడ్జెస్‌తో చేసే సందడి చూడాలంటే సెప్టెంబరు 4న (ఆదివారం) రాత్రి 9 గంటలకు ప్రారంభమయ్యే డాన్స్ ఇండియా డాన్స్ ఎపిసోడ్‌ని చూడాల్సిందే.

మహేష్‌బాబు తనదైన కామెడీ టైమింగ్‌తో అలరించబోతుండగా, సితార వాళ్ల నాన్నతో చేసే అల్లరి ఎపిసోడ్‌కే హైలెట్‌గా నిలవనుంది అంతేకాకుండా, తన ముద్దు ముద్దు మాటలతో మరియు చక్కని డాన్స్ ప్రదర్శనతో సితార ఈ వారం 'జీ తెలుగు ప్రేక్షకులను కనువిందు చేయనుంది.

కాంపిటీషన్ ఫేస్‌ను ప్రారంభించిన అనంతరం మహేష్ బాబు మాట్లాడుతూ "సితారాకు డాన్స్ మీద ఉన్న మక్కువ నన్ను ఈ షోకి వచ్చేలా చేసింది. అంతేకాకుండా మొదటిసారి నా కూతురితో కలిసి టీవీ షోలో కనిపించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఇది ఎప్పటికి మరిచిపోలేని ఒక స్పెషల్ మూమెంట్. ఎన్నో భాషలలో సూపర్‌హిట్‌గా నిలిచిన డాన్స్ ఇండియా డాన్స్ ఇప్పుడు తెలుగులో రావడం మరియు 'జీ తెలుగు మారుమూల గ్రామాల నుండి టాలెంట్‌ని వెలుగులోకి తేవడం అభినందనీయం. ఈ షోలో పాల్గొంటున్న ప్రతిభావంతులైన పోటీదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ తమ కళలను నెరవేర్చుకునే దిశగా అడుగులు వేస్తారని ఆశిస్తున్నాను. అదేవిధంగా, ఈ షోకి తమను ఆహ్వానించిన 'జీ తెలుగు'కి ప్రత్యేక ధన్యవాదాలు అని చెప్పారు.

## భారతదేశంలో ప్రకటనదారులకు నో-కాస్ట్ ఈఎంఐలను ప్రారంభించిన మెటా

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలోని చిన్న వ్యాపారాల వృద్ధి ఎజెండాకు అంకితం చేసిన గ్రో యువర్ బిజినెస్ సమ్మిట్ రెండవ ఎడిషన్‌ను మెటా నేడు నిర్వహించింది. దేశంలోని ప్రకటనకర్తలందరికీ కొత్త మూలధన పెట్టుబడి మద్దతు మరియు మెరుగైన సేవా మద్దతు ఫీచర్‌లను ప్రకటించింది.

మూలధన పెట్టుబడికి అభివృద్ధి చెందుతున్న అవసరాలను పరిష్కరించేందుకు, భారతదేశంలోని చిన్న వ్యాపారాలకు క్యాష్ ఫ్లోను సులభతరం చేసేందుకు ఆర్థిక సహాయ ఫీచర్-నో కాస్ట్ ఈఎంఐను మెటా ప్రకటించింది. నో కాస్ట్ ఈఎంఐ సేవలను మెటా మొదటిసారిగా భారతదేశంలోనే ప్రారంభించింది.

ఈ ఫీచర్ ద్వారా ప్రకటనకర్తలు తమ అడ్వర్టయిజింగ్ క్యాంపెయిన్‌ల కోసం మెటాను 3 నెలలకు సమానమైన నెలవారీ వాయిదాలకు అనుమతించే బ్యాంకుల ద్వారా ఎటువంటి అదనపు వడ్డీ ఖర్చు లేకుండా చెల్లించేందుకు అనుమతిస్తుంది. బ్యాంకుకు చెల్లించవలసిన వడ్డీని మెటా భరిస్తుంది మరియు వ్యాపారులకు తమ ప్రకటన ఖర్చులపై ముందస్తు తగ్గింపును ఇస్తుంది. దేశంలో అనేక నూతన, అభివృద్ధి చెందుతున్న వ్యాపారాలకు మూలధన పెట్టుబడిని అందుకునే విధానం ఆందోళన కలిగిస్తుంది. నో కాస్ట్ ఈఎంఐ బిల్లింగ్‌తో, వారు ఈఎంఐలకు మార్చేందుకు రూ.3,200 మరియు రూ.5,00,000 మధ్య ఏదైనా మొత్తాన్ని ఎంచుకోవచ్చు.

భారతదేశంలోని అనేక చిన్న వ్యాపారాలు తమ వినియోగదారులను చేరుకునేందుకు డిజిటల్ మరియు మెటా ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తున్నందున, వారి సందేహాలను పరిష్కరించే దిశలో వారికి మెరుగైన మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉంది. గ్రో యువర్ బిజినెస్ సదస్సు భారతదేశంలోని మా క్రియాశీల ప్రకటనదారులందరికీ 24 %ఇ% 7 చాట్ మద్దతును నేడు మెటా ప్రత్యేకంగా ప్రకటించింది. అంటే పగలు లేదా రాత్రి, ఏడాదిలో 365 రోజులు, వారు మీకు అవసరమైన మద్దతును అందిస్తారు. ఈ మద్దతును పొందేందుకు, వారు మెటా బిజినెస్ సహాయ కేంద్రంలోని 'సపోర్ట్' ఎంపికను సందర్శించవచ్చు.

# ఎంత తిన్నా ఆకలిగానే ఉంటుందా..



కొన్ని సార్లు భోజనం చేసిన తర్వాత కూడా.. ఆకలిగా అనిపిస్తుంది. కడుపు ఖాళీగా ఉన్నట్లు ఫీల్ అవుతాం. భోజనం చేసిన తర్వాత కూడా ఏదొకటి తినాలనిపిస్తుంది. దీన్నే ఇంగ్లీష్‌లో హంగర్ పాంగ్స్ అంటారు. దీని వల్ల మళ్లీ మళ్లీ తినాలనిపిస్తుంది. మీరు సరిపడినంత తినకపోయినా కూడా.. ఈ లక్షణాలు కనిపిస్తాయి. మీరు రోజుకు కనీసం మూడు పూటలా తింటూన్నారో లేదో చూసుకోండి. మూడూ పూట్లా ఆహారం తీసుకుంటున్నా కూడా.. ఆకలిగా ఉంటే.. డయాబెటిస్, హైపర్ థైరాయిడిజం, డిప్రెషన్, ప్రెగ్నెన్సీ ఉండే అవకాశం ఉంది.

**హంగర్ పాంగ్స్ కారణం ఏమిటి..?** మన మెదడు గ్రెలిన్ అనే హార్మోన్‌ను ఉత్పత్తి చేస్తుంది.. ఇది ఆహారాన్ని జీర్ణం చేయడానికి కడుపులో యాసిడ్ విడుదలను ప్రేరేపిస్తుంది. ఆహారం తీసుకోకపోతే, ఈ యాసిడ్ కడుపు లైనింగ్‌పై దాడి చేస్తుంది. దీని వల్ల ఆకలిగా అనిపిస్తుంది.

మన శరీరంలోని ఆకలి హార్మోన్లు తరచుగా ఆకలి కలిగిస్తాయని అన్నారు. దీనికి చాలా కార ణాలు ఉంటాయన్నారు. వీటితో పోరాడటానికి, మన శరీరం లోని శక్తిని స్థిరీకరించే.. పరిష్కారం కనుక్కోవాలని అన్నారు.

**బాదం..** బాదంలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఈ, మెగ్నీషియం, ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయని పోషకాహార నిపుణులు లవ్‌నీత్ బాత్రా అన్నారు. బాదంలో మెండుగా ఉండే.. ప్రొటీన్, ఫైబర్ రెండూ కడుపు నిండిన ఫీలింగ్‌ను పెంచుతాయి. బాదం తింటే.. విటమిన్ ఈ లోపం, మోనోశాచురేటెడ్ కొవ్వుల లోపం తగ్గుతుంది. ప్రతి రోజూ బాదం తింటే.. తరచుగా తినే.. సమస్య తగ్గుతుందని ఒక అధ్యయనం వెల్లడించింది.

**కొబ్బరి..** కొబ్బరి.. చిరుతిండిలా తీసుకోవడానికి బెస్ట్ ఆప్షన్ అని పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా అన్నారు. ఇది తరచుగా ఆకలి బాధలను అణచివేయడానికి సహాయపడుతుందని చెప్పారు. కొబ్బరిలో ఉండే మీడియం చైన్ ట్రైగ్లిజరైడ్స్ (MCTలలో క్యాప్రిక్, క్యాప్రిలిక్, కాప్రోయిక్, లారిక్ యాసిడ్‌లు ఉన్నాయి) శరీరంలోని కొవ్వును వేగంగా కరిగిస్తాయి, ఆకలిని తగ్గిస్తాయి. దీనితో పాటు, కేలరీలు తగ్గుతాయి. కొబ్బరిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది కడుపును నిండుగా ఉంచుతుంది. కొబ్బరి తింటే.. హంగర్ పాంగ్స్ తగ్గుతాయని లవ్‌నీత్ బాత్రా అన్నారు.

**మొలకెత్తిన శనగలు..** మొలకెత్తిన శనగల్లో ప్రొటీన్, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇవి తింటే.. కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుందని పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా అన్నారు. ప్రొటీన్ జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది, ఇది ఆకలి హార్మోన్లను నియంత్రించడానికి సహాయపడుతుంది. మీరు ఆహారం లిమిట్‌గా తీసుకునేలా చేస్తుంది. మొలకెత్తిన శనగలలో విటమిన్ బీ పుష్కలంగా ఉంటుంది.

**మజ్జిగ..** మజ్జిగ.. ప్రోబయోటిక్ రిచ్ డ్రింక్. ఇందులో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుందని పోషకాహార నిపుణులు లవ్‌నీత్ బాత్రా అంటున్నారు. మజ్జిగ తాగితే మీ ఆకలి తగ్గుతుంది. మజ్జిగాలో కాల్షియం, ప్రొటీన్ కంటెంట్ ఎక్కువాగ ఉంటుంది. ఇవి ఆకలిపై ప్రభావం చూపుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి.

**అవిసె గింజలు, వెజిటెబుల్ జ్యూస్..** హంగర్ పాంగ్స్ తగ్గడానికి, అవిసె గింజలు, వెజిటెబుల్ జ్యూస్ కలిపి తీసుకుంటే మంచిదని పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా సూచించారు. మన డైట్‌లో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ తీసుకోవాలంటే.. వెజిటెబుల్ జ్యూస్ సులభమైన మార్గమని అన్నారు. ఇది మిమ్మల్ని నిండుగా ఉంచుతుంది,

ఆరోగ్యానికి సహాయపడుతుంది. వెజిటెబుల్ జ్యూస్‌లో 1 స్పూన్ వేయించిన అవిసె గింజలు వేసుకుంటే.. ఇంకా హెల్తీగా మారుతుందని అన్నారు. అవిసె గింజలలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. అవి మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

# రోజూ ఉదయం తమలపాకు తింటే క్యాన్సర్ రాదు



తమలపాకుకు హిందూ సంప్రదాయంలో విశిష్టమైన స్థానం ఉంది. పెళ్లిళ్లకైనా.. పేరంటానికైనా... వ్రతాలకైనా.. పూజలకైనా తమలపాకుకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. దీని చరిత్ర సుమారు ఐదు వేల సంవత్సరాల క్రితం నాటిది. గుండె ఆకారంలో ఉండే ఆకు గురించి.. వివిధ మత గ్రంథాలలో, పురాణాలలోనూ ప్రస్తావించారు. భోజనం చేసిన తర్వాత.. పాన్ నమలడం.. చాలా మందికి అలవాటు ఉంటుంది. తమలపాకులో ఎన్నో ఔషద గుణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదంలో, అనేక వ్యాధులను నయం చేయడానికి తమలపాకు వాడతారు. ఈ ఆకులో ఉండే.. ఔషద గుణాలను అనేక అధ్యయనాలు నిర్ధరించాయి.

తమలపాకులో యాంటీ-టాక్సిక్, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ డయాబెటిక్, యాంటీ డయాబెటిక్, యాంటీ-ఇన్ఫ్లమేటరీ, యాంటీ-క్యాన్సర్, యాంటీ-అల్సర్ లక్షణాలు ఉన్నాయి. తమలపాకు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద డాక్టర్ శరద్ కులకర్ణి అన్నారు. దీన్ని తిన్నా, తమలపాకు టీ తాగినా.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని అన్నారు. ప్రతి రోజూ ఉదయం.. ఖాళీ కడుపుతో తమలపాకు తింటే.. నోటి దుర్వాసన, క్యాన్సర్‌తో పోరాడటానికి సహాయపడుతుంది.

తమలపాకులలో యాంటీ-హైపర్‌గ్లైసీమిక్ లక్షణాలు ఉన్నాయి. ఇవి రక్తంలో గ్లూకోజ్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. మీరు డయాబెటిస్ ఉంటే.. తమలపాకు తీసుకుంటే మంచిది. ఇవి తినే ముందు మీ డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.

**నోటి ఆరోగ్యానికి మంచిది..**

తమలపాకు నోటి ఆరోగ్యానికి మంచిది. నోటిలోని బ్యాక్టీరియాతో.. తమలపాకు పోరాడుతుంది. ప్రతి రోజూ ఉదయం తమలపాకు తింటే.. నోటి దుర్వాసన సమస్య దూరమవుతుంది. తమలపాకు తింటే.. నోటి ఇన్ఫెక్షన్లు, అల్సర్లు కూడా తగ్గుతాయి.

**జీర్ణక్రియ మెరుగుపడుతుంది..**

జీర్ణక్రియ మెరుగుపడుతుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. ఇది జీవక్రియను కూడా పెంచుతుంది. ముఖ్యమైన విటమిన్లు, పోషకాలను గ్రహించడానికి ప్రేగులను ప్రేరేపిస్తుంది. దీంతో.. గట్ ఆరోగ్యం మెరుగుపడుతుంది.

**క్యాన్సర్‌తో పోరాడుతుంది..**

తమలపాకులో యాంటీ-క్యాన్సర్ ఏజెంట్స్ ఉన్నాయి. ఇవి క్యాన్సర్ కణాలతో పోరాడతాయి. క్యాన్సర్ కణాలు పెరగకుండా నిరోధిస్తాయ. కణితుల పెరుగుదలను ఆపడంలో కూడా తమలపాకు ప్రభావవంతంగా పని చేస్తుంది. క్యాన్సర్ లక్షణాలతో పోరాడటానికి తమలపాకు మ్యాజికల్‌గా పని చేస్తుంది.

**బరువు తగ్గుతారు..**

తమలపాకులు శరీరంలో ఆక్సీకరణ ప్రక్రియను ప్రోత్సహించడానికి పని చేస్తాయి. ఇది బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది ఆకలిని నియంత్రిస్తుంది. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది.

**తలనొప్పి తగ్గుతుంది..**

నిపుణుల అభిప్రాయం ప్రకారం, తమలపాకులు తలనొప్పికి హోమ్ రెమిడీలా పనిచేస్తుంది. మైగ్రేన్ నుంచి ఉపశమనం పొందడానికి.. తమలపాకు ఉపయోగపడుతుంది.

**ఎలా తీసుకోవాలి..**

ప్రతి రోజూ ఉదయం తమలపాకు టీ, తమలపాకు వాటర్ తాగితే మంచిది. తమలపాకుల నీటిని సిద్ధం చేయడానికి, 2-3 ఆకులను మిక్సీ పట్టి.. దానిలో నీటిని కలిపి, నిమ్మరసం వేసి తాగొచ్చు. తమలపాకులను రాత్రంతా నీళ్లలో నానబెట్టి అందులో నిమ్మరసం కలుపుకుని కూడా తాగొచ్చు. ఖాళీ కడుపుతో దీన్ని తీసుకుంటే మంచి రిజల్ట్స్ ఉంటాయి.

# బ్యూటీ ప్రోడక్ట్స్‌లో కాపర్



కాపర్ పెప్టైడ్స్‌ని స్కిన్ కేర్‌కి ప్రోడక్ట్స్‌ల్లో చేర్చుతున్నారు. గోల్డ్, సిల్వర్ మెటల్స్‌తో కంపేర్ చేస్తే కాపర్ అంత ఆకర్షణీయంగా ఉండదు. కానీ దీనిని వైటల్ మెటల్‌గాను ఎక్కువ శాతం ఇండస్ట్రియల్ డెవలప్మెంట్‌లో ఉపయోగిస్తున్నారు. కాయిన్స్ మొదలగు జ్యూవెలరీ, మిషన్లు, వంట సామాన్లు వంటి ఎన్నో వస్తువులను తయారు చేయడానికి ఉపయోగిస్తారు. నిజానికి పూర్తిగా, అన్ని విధాలుగా కాపర్‌ని ఉపయోగిస్తున్నామని చెప్పొచ్చు. చాలామంది కాపర్‌ను వాడడం వల్ల ఎంతో మేలు కలుగుతుందనే నమ్ముతారు. ముఖ్యంగా సౌత్ ఏషియాకి సంబంధించిన వారి సాంప్రదాయాలలో కాపర్ మెటల్ వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నమ్ముతారు.

అందుకే కాపర్ మెటల్ ఉపయోగించి తయారు చేసిన పాత్రలను వంటలు చేసుకోవడానికి ఉపయోగిస్తారు. ఈ విధంగా కాపర్ వినియోగం ఎన్నో సంవత్సరాల క్రితం మాత్రమే కాకుండా ప్రస్తుతం కూడా కాపర్ మెటల్ ఉపయోగించి తయారు చేసినటువంటి సామాన్లను ఉపయోగించాలని అందరూ భావిస్తున్నారు. ముఖ్యంగా కాపర్ వాటర్ బాటిల్స్, గ్లాసులు, వాటర్ జగ్స్ వంటివి రోజు రోజుకు పెరుగుతున్నాయి.

అంతేకాకుండా వంట చేయడానికి కావలసిన సామాన్లు అన్నిటినీ కాపర్‌తో రీప్లేస్ చేస్తున్నారు. ఎందుకంటే కాపర్ మెటల్ లో ఉండే గుణాలు ఆహార పదార్థాలను బూస్ట్ చేస్తాయి. దాంతో ఆరోగ్యానికి చాలా మేలు కలుగుతుంది. అదే విధంగా బ్యూటీ స్పేస్‌లో కూడా కాపర్ ఉపయోగించడం ప్రారంభించారు. మరి ఏ విధంగా కాపర్ చర్మ సౌందర్యానికి మేలు చేస్తుంది అని తెలుసుకోవాలనుకుంటే ఎలాంటి ఆలస్యం చేయకుండా దీన్ని పూర్తిగా చూసేయండి.

**యవ్వనంగా కనిపించేలా..** కాపర్ పెప్టైడ్స్‌లో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. దాని వల్ల చర్మానికి ఫ్రీ రాడికల్స్ ఏ విధంగానూ ఎఫెక్ట్ చేయవు. అంతేకాకుండా కాపర్ పెప్టైడ్స్ అనేవి ఫైబ్రో బ్లాస్ట్స్ ఎంకరేజ్ చేస్తాయి. దాంతో పాటు కొల్లాజెన్, ఎలాస్టిన్ ఉత్పత్తి అవుతుంది. వీటి ఉత్పత్తి వల్ల చర్మంపై ముడతలు పడకుండా గీతలు వంటివి తగ్గడానికి చాలా సహాయ పడుతాయి. అంతే కాక, చర్మం ఎంతో మృదువుగానే కాకుండా కాంతివంతంగా కనబడుతుంది.

**హీలింగ్ గుణాలు..** కాపర్ పెప్టైడ్స్‌లో హీలింగ్ గుణాలు చాలా ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా స్కిన్ టోన్ కూడా రిపేర్ చేయగల కెపాసిటీ కాపర్ పెప్టైడ్స్‌కు ఉంటాయి. కొన్ని పరిశోధనల ప్రకారం కాపర్ పెప్టైడ్స్‌లో చర్మంలో ఉండేటువంటి డ్యామేజ్డ్ కనెక్ట్ ఫైబర్స్‌ని తొలగించడానికి ఇవి సహాయపడతాయి. అంతేకాక ఇవి కొత్త చర్మంను ఉత్పత్తి చేస్తాయి. ప్రస్తుతం స్కిన్ కేర్‌కు సంబంధించిన ఉత్పత్తుల్లో వాడే ఇంగ్రిడియంట్స్‌లో భాగంగా కాపర్ పెప్టిటైడ్స్‌ను ఉపయోగించడం ఫేమస్. అంతేకాక వీటి ఉపయోగాల వల్ల ప్రతి ఒక్కరూ ఇష్ట పడుతున్నారు.

**పరిశోధన** : ఎలాంటి ఉత్పత్తులైన ఉపయోగించేటప్పుడు వాటి ఇంగ్రిడియంట్స్‌పై పరిశోధనలు తప్పకుండా చేస్తారు. కాకపోతే కాపర్‌కు సంబంధించి క్లినికల్ స్టడీస్ ఇతర ఇంగ్రిడియంట్స్‌తో పోలిస్తే కొంచెం తక్కువగా పరిశోధనలు చేశారని చెప్పొచ్చు. అంతేకాకుండా కొన్ని సందర్భాల్లో అలర్జీక్ రెస్పాన్స్, మంచి రెస్పాన్స్ రాలేదు. దానికి కారణం ఒక్కటే అది ఏంటంటే కాపర్ టాక్సిసిటీ.

ఎప్పుడైతే స్కిన్ కేర్ సొల్యూషన్స్‌లో కాపర్‌ను ఉపయోగిస్తారో అప్పుడు కాపర్ ఇతర ఇంగ్రిడియంట్స్‌తో కూడా మ్యాచ్ అయ్యే విధంగా ఉండాలి, అంటే కాపర్ సొల్యూషన్‌తో పాటు ఇతర పదార్థాలు వేయడం వల్ల కొన్ని సందర్భాల్లో రియాక్షన్ ఫెయిల్ అవుతుంది. కానీ సెన్సిటివ్ స్కిన్ ఉన్నవారు కాపర్ పెప్టైడ్స్‌ని ఉపయోగించవచ్చు. ముఖ్యంగా చర్మంపై ఉండే ముడతలు, గీతలు వంటివి తగ్గించుకోవడానికి ఇది ఎంతో పర్ఫెక్ట్ ఇంగ్రిడియంట్. ఐ లాషెస్, ఐబ్రో గ్రోత్ కోసం దీనిని ఉపయోగించవచ్చు.

అన్ని రకాల స్కిన్ టైప్స్ ఒకే విధంగా ఉండవు. అలాంటప్పుడు మీకు ఎలాంటి ఇంగ్రిడెంట్స్ అయితే సెట్ అవుతాయో లేదో తెలుసుకోవడానికి చిన్న ప్యాచ్ టెస్ట్ నిర్వహించి అప్పుడు మాత్రమే ఉపయోగించడం ఎంతో అవసరం అని గుర్తుంచుకోవాలి. ఈ ఇంగ్రిడియంట్ ఎంతో కొత్తది అయినా సరే స్కిన్ పై ఎంతో పాజిటివ్ ఇంపాక్ట్ ఉంటుంది అని గమనించాలి. స్కిన్ ఇన్ఫ్లమేషన్ తగ్గించుకోవడం నుండి చర్మ ఆరోగ్యాన్ని పెంచుకోవడం వరకూ ఎన్నో విధాలుగా కాపర్ పెప్టైడ్స్ సహాయపడతాయి. అందుకే ఎక్కువ శాతం మంది ఈ ఇంగ్రిడియంట్స్‌ని కూడా రిపేర్ చేయడం ప్రారంభించారు.

# వేగన్ పాలు, డెయిరీ పాలు ?



ఆహారంలో పోషకాలు చాలా ముఖ్యం అవి శరీర అభివృద్ధి, మానసిక ఆరోగ్యానికి కూడా చాలా ఉపయుక్తం. అలాగే కాల్షియం శరీరానికి కావాల్సిందే. ఇవన్నీ పాలలో దొరుకుతాయి. మన ఆహారంలో కాల్షియం పొందడానికి పాలు మరియు పాల ఉత్పత్తులు మంచి ఎంపిక అని వైద్యులు సైతం చెబుతుంటారు. పాలు అనగానే ఎక్కువ మందికి గుర్తుకు వచ్చేది ఆవు, గేదె పాలు మాత్రమే. ఈ మధ్యకాలంలో బాదం, సోయా, ఓట్స్ పాలు ఆరోగ్యకరమైనవి అని చాలా మంది అనుకుంటున్నారు. అయితే డెయిరీ పాలు మంచివా.. లేక వేగన్ పాలు మంచివా .

**పాలు ఆరోగ్యకరమా?** పాలలో అధికంగా పోషకాలు ఉంటాయి. ఇందులో 9 ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి: కాల్షియం, విటమిన్ D, పొటాషియం, ఫాస్పరస్, ప్రొటీన్, రిబోఫ్లావిన్, నియాసిన్, విటమిన్ B12, విటమిన్ A మరియు పాంతోతేనిక్ యాసిడ్ ఉంటాయి. విటమిన్లు A & D జోడిస్తారు. కానీ మిగిలినవి సహజంగా సంభవిస్తాయి. ముఖ్యమైన పోషకాలు మనం ఆహారం నుండి పొందవలసిన సమ్మేళనాలు, ఎందుకంటే మన శరీరాలు వాటిని తయారు చేయగలవు.

**పాల ప్రయోజనాలు** : బలమైన ఎముకలకు కాల్షియం చాలా ముఖ్యం. అది పాలలో పుష్కలంగా ఉంటుంది. పాలలోని కాల్షియం, విటమిన్ డి, విటమిన్ కె, ఫాస్పరస్, ప్రొటీన్ మరియు మెగ్నీషియం బలమైన ఎముకలను తయారు చేస్తుంది. మంచి కాల్షియం వల్ల ఎముకలు దృఢంగా ఉంటాయి. బోలు బోలు ఎముకల వ్యాధిని నివారిస్తుంది. ఆకు కూరలు, బీన్స్ మరియు గింజలు వంటి మొక్కల మూలాల ద్వారా కాల్షియం పొందడం సాధ్యమే అయినప్పటికీ, చాలా మంది ఆ ఆహారాలను తగినంతగా తినరు. కాల్షియం, విటమిన్ డి మరియు పొటాషియం ఆందోళన కలిగించే పోషకాలు, అంటే మెజారిటీ అమెరికన్లు ఈ పోషకాలను తగినంతగా పొందలేరు.

**ఆవు పాల రకాలు** : ఆవు పాలను కొనుగోలు చేసేటప్పుడు వివిధ రకాల కొవ్వు శాతాలు, సేంద్రీయ, లాక్టోస్ రహిత, రుచి మరియు పచ్చితో సహా వివిధ ఎంపికలు ఉన్నాయి.

**హోల్ పాలు** : 3.25% కొవ్వు ఉంటుంది. 1 కప్పుకు 150 కేలరీలు మరియు 8 గ్రాముల కొవ్వు ఉంటుంది.

**కొవ్వు తగ్గించిన పాలు** : 2% పాల కొవ్వు ఉంటుంది. 1 కప్పుకు 120 కేలరీలు మరియు 5 గ్రాముల కొవ్వు ఉంటుంది.

**కొవ్వు తక్కువున్న పాలు** : 1% పాల కొవ్వు ఉంటుంది. 1 కప్పుకు 110 కేలరీలు మరియు 2.5 గ్రాముల కొవ్వు ఉంటుంది.

**వెన్న తీసిన పాలు** : ఇందులో కొవ్వు ఏమాత్రం ఉండదు. 1 కప్పుకు 80 కేలరీలు మరియు కొవ్వు ఉండదు.

**సేంద్రీయ పాలు** : యాంటీబయాటిక్స్‌తో చికిత్స చేయని, హార్మోన్లు ఇవ్వని (పునరుత్పత్తి లేదా ఎదుగుదల కోసం) మరియు వాటి ఆహారంలో కనీసం 30% పచ్చిక బయళ్లలో తినిపించిన ఆవుల నుండి వస్తుంది.

**లాక్టోస్ లేని పాలు** : లాక్టోస్ అనేది పాలలో కనిపించే సహజ చక్కెర. ఇది మన శరీరంలోని లాక్టేజ్ అనే ఎంజైమ్ ద్వారా విచ్ఛిన్నమవుతుంది. కొందరు వ్యక్తులు ఏదైనా లేదా తగినంత లాక్టేజ్‌ను ఉత్పత్తి చేయరు. కాబట్టి కొంతమంది తయారీదారులు శరీరం వెలుపల విచ్ఛిన్నం చేయడానికి పాలలో లాక్టేస్‌ను జోడిస్తారు. ఉచిత గ్లూకోజ్ ఉండటం వల్ల లాక్టోస్ లేని పాలు సాధారణ పాల కంటే కొంచెం తియ్యగా ఉంటాయి.

**ఫ్లేవర్డ్ మిల్క్** : చాక్లెట్, స్ట్రాబెర్రీ, వనిల్లా మరియు ఇతర రుచులను తీసుకురావడానికి అదనపు పదార్థాలను కలుపుతారు. ఫ్లేవర్డ్ మిల్క్‌లో అదనపు చక్కెరలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి కొనుగోలు చేసే ముందు ఎల్లప్పుడూ పోషకాహార వాస్తవాల లేబుల్‌ను తప్పకుండా చదవండి.

**పచ్చి పాలు** : పాశ్చరైజ్ చేయని పాలను పచ్చి పాలు అంటారు. పచ్చి పాలలో ఉండే బ్యాక్టీరియా అలాగే ఉంటుంది. ఈ పాల వల్ల కొందరిలో అలెర్జీలు వచ్చే ప్రమాదం ఉంటుంది.

**ఆవు పాలతో ఆందోళనలు** : పాలు అనేక ప్రయోజనాలను కలిగి ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ, చాలా మంది ప్రజలు వివిధ కారణాల వల్ల పాలను తాగరు.

**అలెర్జీలు:** కొందరిలో పాలు తాగడం వల్ల అలెర్జీలు వస్తాయి. పాల అలెర్జీ శిశువుల్లోనూ ఉంటుంది. అలెర్జీలు ఉన్న వాళ్లు పాలకు దూరంగా ఉండాలని చెబుతారు వైద్యులు.

**పర్యావరణ ఆందోళనలు:** పాడి పశువులు ఎక్కువ గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను ఉత్పత్తి చేస్తాయి. ఆవులను పెంచడానికి ఎక్కువ ఎక్కువ వనరులు అవసరం అవుతాయి.

**యాంటీబయాటిక్స్, పురుగు మందులు:** సేంద్రీయ పాలలో యాంటీబయాటిక్స్, పురుగు మందులు తక్కువగా ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ, ప్రతి ఒక్కరూ ఆ ఎంపికను పొందలేరు. యాంటీ బయాటిక్స్ మరియు పురుగు మందులు సాంప్రదాయ (సేంద్రీయ) పాలలో ప్రబలంగా ఉన్నట్లు కనుగొనబడింది.

**హార్మోన్లు:** ఆవు పాలలో ఈస్ట్రోజెన్ మరియు ప్రొజెస్టెరాన్ ఉంటాయి. కాబట్టి ఈ హార్మోన్లు క్యాన్సర్‌కు కారణమవుతాయని, బాలికలలో యుక్తవయస్సుకు దారితీస్తుందని కొందరు భయపడుతున్నారు. అయితే దీనిపై పూర్తి స్థాయిలో పరిశోధనలు జరగాల్సి ఉంది.

**మొక్కల ఆధారిత పాల ప్రత్యామ్నాయాలు** : పాల ప్రత్యామ్నాయ ఎంపికలు దాదాపు ప్రతిరోజూ పెరుగుతున్నట్లు కనిపిస్తున్నాయి. విభిన్న రకాలను కొనసాగించడం కష్టం.

**సోయా పాలు** : సోయాబీన్‌లను నీటిలో నానబెట్టి సోయా పాలను తయారు చేస్తారు. ఇది ఆవు పాలలో ఉన్నంత ప్రోటీన్‌ను కలిగి ఉంటుంది. వ్యాధి-పోరాట ఐసోఫ్లేవోన్‌లలో సమృద్ధిగా ఉంటాయి. సోయా పాలు కాల్షియం మరియు ఇతర విటమిన్లు మరియు ఖనిజాలతో బలపరచబడి, ఆవు పాలతో సరిపోతుంది. కొందరు వ్యక్తులు సోయా తీసుకోవడం మరియు రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**గింజ పాలు** : గింజలను నీటిలో నానబెట్టి గింజ పాలు తయారు చేస్తారు. విభిన్న స్థిరత్వం, క్యాలరీ కంటెంట్‌లు మరియు పోషకాలతో చాలా రకాలు ఉన్నాయి. బాదం, జీడిపప్పు, వాల్‌నట్ పాలు అన్నీ మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి.స్వచ్ఛమైన గింజ పాలు మరియు ఇతర సూత్రాల మధ్య పోషక వ్యత్యాసాలు చాలా ముఖ్యమైనవి.

ఎక్కువ బాదంపప్పులతో తయారు చేయబడిన స్వచ్ఛమైన బాదం పాలలో కేలరీలు, ఆరోగ్యకరమైన కొవ్వులు మరియు ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి.

**మరికొన్ని పాల రకాలు:** వోట్ పాలు, కొబ్బరి పాలు, బియ్యం పాలు, జనపనార పాలు.

**ప్లాంట్ మిల్క్ ప్రయోజనాలు** : మొక్కల పాలు పర్యావరణ మరియు పోషక ప్రయోజనాలను అందిస్తాయి. ప్రత్యామ్నాయ పాల పానీయాలలో ఉపయోగించే మొక్కలకు పాడి పశువుల కంటే తక్కువ భూమి, నీరు, ఎరువులు మరియు శక్తి అవసరం.

మొక్కల పాలు ఆవు పాలకు మంచి ప్రత్యామ్నాయాన్ని అందిస్తాయి. అయినప్పటికీ అవి పూర్తిగా పోషకాహారంగా పోల్చదగినవి కావు. మొక్కల పాలు సాధారణంగా ఆవు పాల కంటే సంతృప్త కొవ్వు మరియు కేలరీలలో తక్కువగా ఉంటాయి మరియు మొత్తం మొక్కల యొక్క కొన్ని పోషక ప్రయోజనాలను అందిస్తాయి.

**ఏ పాలు ఉత్తమం?** ప్లాంట్ మిల్క్, డెయిరీ పాలు ఏవి మంచివి అనే ప్రశ్నకు సమాధానం లేదనే చెప్పాలి. అయితే వ్యక్తిగత ఆహార అవసరాలు, పరిమితులు, ఆందోళనలు, బడ్జెట్ మీద ఏ పాలు తీసుకోవాలనేది ఆధారపడి ఉంటుంది.

## నాగార్జున సాగర్‌కు స్థల ప్రదాత ముక్త్యాల రాజా

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం వేల ఎకరాలు భూమి దానం, ఆరోజుల్లోనే లక్షలాది రూపాయలు ప్రాజెక్టు కోసం సహాయం చేసి, ప్రాజెక్టు నిర్మాణానికి కీలకపాత్ర వహించిన రాజా వారికి ఘన నివాళులు. పల్నాడు ప్రజలందరు రాజాకి ఋణపడి ఉంటారు. శాశ్వతంగా హృదయంలో దేవునిగా కొలుస్తారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి మూల పురుషుడు ముక్త్యాల రాజా.

ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ముఖ్యంగా నల్లగొండ, గుంటూరు, ఖమ్మం, కృష్ణా జిల్లాలలో ప్రజలు ఈ రోజు సుభిక్షంగా పాడి పంటలతో ఉన్నారంటే వారే కారణం. వంశ పారంపర్యంగా వచ్చిన రాజరికంతో తృప్తి చెందలేదు.

ప్రజలకు పది కాలాలు ఉపయోగపడాలన్న సదుద్దేశంతో, తన సొంత ఖర్చులతో వూరు వూరు తిరిగి రైతులను చైతన్యం చేసి కృష్ణా ఫార్మర్స్ సొసైటీ ని స్థాపించి నాగార్జున సాగర్ వద్ద (నంది కొండ వద్ద) ఆనకట్ట కడితే బహుళార్థసాధకంగా ఉపయోగపడి ఆ నీటితో పంటలు పండించుకుని కరువులు దూరం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి అయి తెలుగునేల అన్నపూర్ణగా, భారత దేశ ధాన్యాగారంగా మారుతుందని తలంచి, ఆనకట్టలు ఆధునిక దేవాలయాలని భావించి బ్రిటీష్ ప్రభుత్వానికి నివేదించి నాగార్జున సాగర్ నిర్మాణం పై పాలకుల దృష్టి పడేలా చేశారు.

ఈలోగా దేశానికి స్వాతంత్ర్యం రావడంతో, కేంద్ర ప్రభుత్వం వద్దకు రైతులను పెద్ద సంఖ్యలో తీసుకెళ్లి గాంధీజీకి నాటి ప్రధాని జవాహర్లాల్ నెహ్రూ, పటేల్ దృష్టికి తీసు కెళ్లడంతో కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ పరిశీల నకై ఒక ఖోస్లా కమిటీని నియమించింది.

ఆనాడు కీకారణ్యంగా ఉన్న ప్రాజెక్ట్ ప్రదే శానికి తన సొంత ఖర్చులతో విజయవాడ నుండి దారి నిర్మించి వారికి ఆ ప్రదేశాన్ని, అక్కడి కృష్ణమ్మ జల సిరిని చూపి ఆ కమిటీని ఒప్పించి ప్రధాని జవాహర్లాల్ నెహ్రూతో 1955లో నాగార్జునసాగర్ నిర్మాణానికి పునాది రాయి వేయించి పూర్తి అయ్యే వరకు పర్యవేక్షించి దేశంలోని ఓ పెద్ద బహుళార్థక ప్రాజెక్టను నిర్మింప జేసిన మహానుభావుడు జగ్గయ్యపేట వద్ద గల ముక్త్యాల సంస్థనా ధీశుడు రాజా వాసిరెడ్డి గోపాలక్రిష్ణ మహేశ్వర ప్రసాద్.

1972 లో స్వర్గస్థులైన శ్రీ శ్రీ రాజా వాసిరెడ్డి గోపాలక్రిష్ణ మహేశ్వర ప్రసాద్‌కి ఇవే మన నివాళులు జోహార్ రాజా జోహార్.

## గంటకు 180 కిలోమీటర్ల వేగంతో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైల్

నిన్న, మన వందే-భారత్ express trian, గంటకు 180 కిలోమీటర్ల వేగం సాధించింది. అంత వేగంతో వెళ్లినా, నిండుగా ఉన్న నీళ్ల గ్లాసు తొణకకుండా, బెణకకుండా నిలబడింది. మన దేశపు నిర్మాణ సామర్థ్యం ప్రమాణ పూర్వకంగా నిరూపణ అయింది.

మన ఎలక్ట్రానిక్ మీడియా దౌర్భాగ్యం ఏమంటే, నిన్న దేశం సాధించిన ఇంత గొప్ప ఆవిష్కరణ గురించి ఒక్క నిమిషం కూడా చూపలేదు.

కానీ, ఢిల్లీలో కూలగొట్టబోతున్న twin-towers గురించి గంటల కొద్దీ చర్చలు పెట్టారు.

దీన్నిబట్టి, మనం విధ్వంసానికి మాత్రమే ప్రాముఖ్యత ఇస్తూ, చెప్పుకోదగ్గ విజయాలను, పంచుకోవలసిన విషయాలను విస్మరిస్తున్నాము.

2014 వరకు, సూపర్ ఫాస్ట్ express ట్రైన్ అంటే గరిష్ట వేగం 50 - 55 కిలోమీటర్లు (average కాదు, definition). ఆ వేగంతో పోలిస్తే, 180 కిలోమీటర్ల వేగం నిస్సందేహంగా ఘనవిజయం. 2024 చివరిలోగా, మొత్తం 450 రైళ్లు ప్రవేశపెట్టాలని ప్రణాళిక.

2025 తరవాత హైదరాబాద్ నుండి విజయవాడ: 1.5 గంటలు, బెంగుళూరు: 4.5 గంటలు, తిరుపతి: 4 గంటలు, చెన్నై: 4.5 గంటలు, ముంబై: 4.5 గంటలు, పుణె: 4 గంటలు. ఢిల్లీ: 9 గంటలు. భారత్ మాతాకీ జై.

## వేకువజామునే పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యేఅలజంగి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో ఒకటవ వార్డు జగన్నాథపురం ప్రాంతంలో వేకువ జామునే వాలంటీరుగా మారి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పార్వతీపురం శాసన సభ్యులు అలజంగి జోగారావు పాల్గొన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీన జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమం యధావిధిగా గురు వారం ప్రారంభం అయింది. వాలంటీర్లు గడప గడపకు నేరుగా వెళ్లి పింఛన్లను పంపిణీ చేస్తున్నారు. ఇంతలో ఆకస్మికంగా శాసన సభ్యులు జోగారావు పాల్గొని లబ్ధిదారుల గడప గడపకు వెళ్లి పింఛను అందజేయడంతో లబ్ధిదారులు ఒకింత ఆశ్చర్య పోయారు. శాసన సభ్యులు రావడం, పంపిణీ చేయడం నిజమా, కలా అనుకున్నారు. శాసన సభ్యులు వాలంటీరులా పింఛను అందించడంతో సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాలంటీర్ల సేవలపై సంతృప్తిగా ఉన్నారా అని ఆరా తీసారు. సంతోషంగా ఉన్నామని ఏటువంటి శ్రమ, నిరీక్షణ లేకుండా ఉదయాన్నే తమ ఇంటి తలుపు తట్టి పింఛన్లు అందజేస్తున్నారని లబ్ధిదారులు వివరించారు. ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్లను నియమించి చేదోడు వాదోడుగా నిలిపారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి బాలకృష్ణ, మంత్రి రవికుమార్, స్థానిక నాయకులు, వార్డు వెల్ఫేర్ సెక్రటరీ, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులు అందరికీ సంక్షేమ పథకాలు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం గా గెలిపించుకోవాల్సిన చారిత్రాత్మక అవసరం ఉంది అని గడప గడపన తిరిగి ఎమ్మెల్యే అలజంగి జోగారావుకోరారు.గడప గడపనా తిరుగుతూ ప్రజల వద్దనుంచి పెద్ద యెత్తున ఆశీర్వాదములు స్వీకరిస్తున్నఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం అర్బన్: ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో పార్వతిపురం పురపాలక సంఘం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న క్రమంలో గురువారం ఉదయం 1వ సచివాలయం, 1వ వార్డు పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి వార్డు ఇంచార్జీ బత్తుల శ్రీదేవి, నాయకులు బి శ్రీనివాసరావు, బి నాగేష్, 1వ వార్డు స్థానిక నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి, హారతులు పట్టి ఘనంగా ఆహ్వానం పలకడం జరిగినది. అనంతరం ఎమ్మెల్యే , ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి నేరుగా ప్రతీ ఒక్కరి ఇంటికి వెళ్లి వారికి జగన్ వైసీపీ ప్రభుత్వం ఈమూడెళ్ళ పరిపాలనా కాలంలో కుల మత పార్టీలకు అతీతంగా అర్హతను ప్రామాణికంగా చేసుకుని



అందచేసిన సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరాతీస్తు, అర్హులు అందరికీ పథకాలు అందుతున్నదీ లేనిదీ అడిగి తెలుసుకుని అర్హత ఉండి ఇంకా ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేకున్న వారి వివరాలు తెలుసుకుని వాటిని నమోదు చేయించి వారికి రానున్న కాలంలో అర్హత మేరకు ఆయా పథకాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు కాలనీ వీధులలో గల సమస్యలను సహితం అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో గడప గడపనా మహిళలు ఎమ్మెల్యే కి నుదుటిన కుంకుమ బొట్టు పెట్టి, హారతి పట్టి నిండు మనసుతో ఎమ్మెల్యే గారినీ, సీఎం గారిని దీవించగా వారందరికీ ఎమ్మెల్యే ఇదే ప్రేమాభిమానాలు చూపించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని నిండు మనసుతో దీవించి మళ్లీ సీఎం గా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పార్టీ ప్రజా ప్రతినిధులు మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, వైస్ చైర్మన్ కొండపల్లి రుక్మిణీ, వైస్ చైర్మన్ ఇండుపూరు గున్నేస్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవి కుమార్, ఏ ఏం సి వైస్ చైర్మన్ వి శంకర్రావు, స్థానిక మున్సిపాలిటీ పరిధిలో గల వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కోఆప్షన్ సభ్యులు, ఏఎంసి డైరెక్టర్లు, స్టేట్ కార్పొరేషన్ల డైరెక్టర్లు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికుల స్థితి గతులపై సమగ్ర సర్వే ప్రారంభం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర వ్యాప్తంగా అసంఘటిత రంగ కార్మికులు, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి జీతభత్యాలు, కార్మికులకు యాజమాన్యం అందిస్తున్న సౌకర్యాలపై సమగ్ర పరిశీలన నిమిత్తం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల సమగ్ర సర్వే నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా గురువారం గరుగుబిల్లి మండలంలోని గరుగుబిల్లి, చినగుడబ, ఉల్లిభద్ర గ్రామాలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, రైస్ మిల్ కళాశీల లో సమగ్ర సర్వే నిర్వహించడం జరిగింది. ఆయా గ్రామాలలో సిఐటియు నాయకులు పర్యటించి కార్మికుల వద్ద నుండి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బీవీ రమణ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళు గా కార్మికవర్గం పోరాడి సాధించుకొన్న హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయని, పర్మినెంట్ ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించి వారికి కనీస వేతనాలు రిటైర్మెంట్ సదుపాయాలు, పెన్షన్ ఇవ్వకుండా ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని ఈ పరిస్థితులలో కార్మికవర్గం ను ఐక్యం చేసేందుకు సీఐటీయూ కృషి చేస్తుందని సీఐటీయూ చేస్తున్న కృషి కి కార్మికవర్గం సహకరించాలని కోరారు...ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మల్లేష్ , చంద్రావు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ నిర్ణయం చారిత్రాత్మకం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** విద్యా శాఖలో దాదాపుగా రెండు దశాబ్దాల కాలంగా భర్తీ కాకుండా నిలిచిపోయిన ఎంఈఓ పోస్టులను భర్తీ చేసేందుకు 666 ఎంఈఓ పోస్టులను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నూతనంగా మంజూరు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం హర్షం వ్యక్తం చేశారు.ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ కు న్యాయపరమైన ఆటంకాల కారణంగా గత రెండు దశాబ్దాలుగా రెగ్యులర్ ఎంఈఓ పోస్టులను భర్తీ చేయలేదని, ఈ కారణంగా ప్రాథమిక విద్యా రంగం పర్యవేక్షణ లోపంతో అస్తవ్యస్తంగా తయారైందన్నారు. ఈ నేపథ్యంలో న్యాయపరమైన ఆటంకాలు ఏర్పడకుండా జడ్పీ టీచర్లకు అదనంగా ఎంఇఓ పోస్టులను మంజూరు చేసినట్లయితే సమస్య పరిష్కారం అవుతుందని ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం తరపున పలుమార్లు సీఎం వైయస్ జగన్ కు ప్రాతినిధ్యం చేసిన విషయాన్ని సామల గుర్తు చేశారు. ఏది ఏమైనప్పటికీ విద్యాశాఖలో నూతనంగా 666 ఎంఈఓ,36 డిప్యూటీ డీఈఓ పోస్టులను మంజూరు చేసి దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించి సీఎం జగన్ చరిత్ర సృష్టించారని, ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తరపున సీఎంకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు సామల పేర్కొన్నారు.

## జాప్యం చేయకుండా మూడు రాజధానుల బిల్లు..!!



**అమరావతి:** ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలకు ముహూర్తం కుదిరింది. ఈ నెల మూడోవారంలో అసెంబ్లీని సమావేశ పర్చాలని అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ నెల 20వ తేదీ తరువాత ఏ రోజైనా అసెంబ్లీ భేటీ అవ్వొచ్చని సమాచారం. ఈ సమావేశాలను వారం రోజుల పాటు నిర్వహించేలా అధికార పార్టీ ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. దీన్ని పొడిగించడమా? లేక కుదించడమా? అనేది ప్రభుత్వం బిజినెస్ అడ్వైజరీ కమిటీ భేటీలో నిర్ణయిస్తుంది.

అంతకంటే ముందు- ఏపీ మంత్రివర్గం సమావేశమౌతుంది. ఈ నెల 7వ తేదీన వెలగపూడి సచివాలయంలో ఈ సమావేశం షెడ్యూల్ అయింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దీనికి అధ్యక్షత వహిస్తారు. వర్షాకాల సమావేశాలను ఎప్పుడు చేపట్టాలనేది ఈ భేటీలో ఖారరవుతుంది. దీనితోపాటు- సభలో ప్రవేశపెట్టడానికి ఉద్దేశించిన బిల్లులపై ఇందులో చర్చిస్తారు. ప్రత్యేకించి- మూడు రాజధానుల బిల్లు విషయంలో ఇక జాప్యం చెయ్యకూడదని, ఈ భేటీలో దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోన్నట్లు తెలుస్తోంది.

నిజానికి- ఏపీ మంత్రివర్గం కిందటి నెల 29వ తేదీ నాడే సమావేశం కావాల్సి ఉంది. అది ఇవ్వాళ్టికి వాయిదా పడింది. వైఎస్ జగన్ కడప జిల్లా పర్యటనను దృష్టిలో పెట్టుకుని రెండోసారి కూడా ఈ భేటీని వాయిదా వేశారు. సెప్టెంబర్ 7వ తేదీన నిర్వహించేలా షెడ్యూల్ చేశారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని కడప జిల్లా ఇడుపులపాయలో గల వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళి అర్పించాల్సి ఉన్నందున- ఈ నిర్ణయం తీసుకున్నారు.

7వ తేదీన నిర్వహించ తలపెట్టిన మంత్రివర్గ భేటీలో వర్షాకాల సమావేశాల తేదీని ఖరారు చేస్తారు. ఈ నెల 20వ తేదీ తరువాత నిర్వహించేలా ప్రాథమిక నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. ఇదివరకు మూడు రాజధానుల బిల్లులను ప్రభుత్వం వెనక్కి తీసుకున్న విషయం తెలిసిందే. మరింత మెరుగైన బిల్లుతో వస్తామంటూ వైఎస్ జగన్ అప్పట్లోనే తేల్చి చెప్పారు. ఆ తరువాత ఇప్పటివరకు అది చర్చకు రాలేదు.

కాగా- ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ వైఖరి ఏమిటనేది ఆసక్తికరంగా మారింది. ఇదివరకు ఆ పార్టీ శాసనసభ బడ్జెట్ సమావేశాలను బహిష్కరించిన విషయం తెలిసిందే. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించారు. ఈ బహిష్కరణను ఈ వర్షాకాల సమావేశాల కోసం కూడా కొనసాగిస్తారా? లేక సభకు హాజరవుతారా? అనేది ఆసక్తిగా మారింది. రాష్ట్రంలో ఇప్పుడు నెలకొన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో చంద్రబాబు సభకు హాజరైతేనే బాగుంటుందనే అభిప్రాయం తెలుగుదేశం పార్టీ నేతల్లో వ్యక్తమౌతోంది.


## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



**విజయనగరం:** ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి హామీ ఇచ్చారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకొనేందుకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఇంతకుముందు కూడా ఇలాంటి సంయుక్త సమావేశాలను నిర్వహించి, సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలనుంచి వచ్చిన వినతులను పరిశీలించి, వాటిలో, జిల్లా స్థాయి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని, రాష్ట్ర స్థాయి సమస్యలను ప్రభుత్వానికి నివేదించి, పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

ఎపి రెవెన్యూ అసోసియేషన్, ఎపి టీచర్స్ ఫెడరేషన్, 108 సర్వీసెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఎపి విఆర్ఓస్ అసోసియేషన్, ఎపి ఆర్‌డబ్ల్యూఎస్ ఎంప్లాయిస్, ఇంజనీర్స్ అసోసియేషన్, ఎపి సర్వే ఎంప్లాయిస్ అసోసియేషన్, ఎపి ఎన్‌జీఓస్ అసోసియేషన్, ఎపి నాన్ గ్రాడ్యుయేట్ వెటరేరియన్స్ ఫెడరేషన్, ఎపిఎస్ఆర్‌టిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ తదితర పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ తమతమ శాఖల పరంగా సమస్యలతోపాటు, ఉద్యోగుల ఇతర సాధారణ అంశాలను కూడా వివరించారు. తమ సంఘాల తరపున వినతిపత్రాలను డిఆర్ఓ ఎం.గణపతిరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి దేవ్‌ప్రసాద్, ఇతర సిబ్బంది, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## గాలి వాతావరణం లేని అంతరిక్షంలో వరి మొక్కలు పండించిన చైనా



అమెరికా అంతరిక్షంలో కట్టిన అంతరిక్ష కేంద్రం ఇప్పటికీ ఒక అద్భుతం. అలాంటి అంతరిక్ష కేంద్రాన్ని సొంతంగా నిర్మించు కుంటోంది చైనా. ఆ స్పేస్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి అవుతున్న తరుణంలోనే చైనా పలు సైన్స్ ప్రయోగాలు ప్రారంభించింది.

అందులో భాగంగానే జీరో గ్రావిటీ ల్యాబ్ లో వరి మొక్కలను విజయవంతంగా పెంచేసింది. ఈ విషయాన్ని చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్స్ (సీఏఎస్) తన లైఫ్ సైన్స్ పరిశోధనల్లో వెల్లడించింది. ఈ ఏడాది జులైలో ఈ ప్రయోగాన్ని విజయవంతం చేసినట్లు తెలిపింది.

చైనా అంతరిక్షంలో రెండు రకాలైన వరి విత్తనాలు థాలేక్రెస్ అనే క్యాబేజ్ జాతికి చెందిన విత్తనంతోపాటు వరికి సంబంధించిన విత్తనాలతో స్పేస్ స్టేషన్ లోని వెంటియన్ ల్యాబ్ లో ఈ ప్రయోగాలు చేసినట్లు పేర్కొంది. చైనా వ్యోమ గాములు అంతరిక్షంలోని కృత్రిమ వాతావరణంలో ఈ విత్త నాల నుంచి మొక్కలను విజయవంతంగా పెంచడం గమనార్హం. థాల్స్ క్రేస్ నాలుగు ఆకులు మొలవగా.. వరి మొక్కలు సుమారు 30 సెం.మీల వరకూ పెరిగాయి. రేడియేషన్ స్థాయిలు అధికంగా ఉండే అంతరిక్షంలో మొక్కలు ఏ విధంగా ఉంటాయన్నది ఈ పరిశోధన. చైనా సైన్స్ అకాడమీ పరిశోధకుడు జెంగ్ హుక్వింగ్ మాట్లాడుతూ.. 'ఈ రెండు ప్రయోగాలు అంతరిక్షంలోని ప్రతి మొక్క జీవిత కాలాన్ని అధ్యయనం చేసేందుకు ఉపకరిస్తుందన్నారు.

మొక్కలను పెంచేందుకు మైక్రోగ్రావిటీలో మొక్కల ఉత్పత్తి సామర్థ్యాన్ని ఎలా పెంచాలో పరిశోధనల్లో తెలుస్తుందని చెప్పారు. భూమిలాంటి వాతావరణంలో కృత్రిమంగా పెంచగలమని.. మొక్కలు పుష్పించడం జరిగితే అంతరిక్షంలో మరిన్ని పంటలను పండించేందుకు దోహదపడుతుందని జెంగ్ అన్నారు.

చైనా అంతరిక్షంలో మొక్కలు పెంచడం ఇది రెండో సారి. గత ఏడాది జులైలో చాంగ్ 5 అనే మిషన్ తో ఒక వ్యోమగామి బృందం వరిమొక్కను పెంచింది. ఒక వీడియోను కూడా సోషల్ మీడియాలో పోస్టు చేసింది.

## మరింత తగ్గిన వాణిజ్య సిలిండర్ ధర.. ఇకపై గృహావసరాలకు 15 రోజులకు ఒకటే సిలిండర్!

వాణిజ్య సిలిండర్ వినియోగదారులకు మరికాస్తంత ఊరట దక్కింది. 19 కిలోల ఎల్పీజీ సిలిండర్ ధరను రూ.91.50 మేర ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు తగ్గించాయి. ఇవి ప్రతి నెలా 1వ తేదీన ఎల్పీజీ ధరలను సవరిస్తుంటాయి. దీంతో ఢిల్లీలో వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధర రూ.1,976 నుంచి రూ.1,885కు దిగొచ్చింది. ఆగస్ట్ 1న 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర రూ.36 తగ్గడం గమనార్హం. అంతేకాదు జులైలోనూ ధర 8.5 శాతం మేర తగ్గింది.

ఇక ఇళ్లల్లో వినియోగించే ఎల్పీజీ సిలిండర్ల ధరల్లో ఎటువంటి మార్పు లేదు. ప్రస్తుతం అమల్లో ఉన్న ధరలే కొనసాగుతాయి. అయితే, బీపీసీఎల్ ఒక కొత్త నిబంధన తీసుకొచ్చింది. తన కస్టమర్లకు 15 రోజులకు ఒకటే సబ్సిడీ సిలిండర్ అంటూ పరిమితి విధించింది. అంటే ఒక సిలిండర్ నుంచి మరో సిలిండర్ బుకింగ్ మధ్య 15 రోజుల విరామం ఉండాలి. ఐఓసీ, హెచ్‌పీసీఎల్ ఇంకా ఇటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఇవి కూడా అనుసరించొచ్చు.

## తేజస్ 2.0 మెగా ప్రాజెక్టుకు క్యాబినెట్ కమిటీ ఆమోదం



ఆయుధ తయారీ రంగంలో స్వావలంబన కోసం ఏళ్ల తరబడి భారత్ చేసిన కృషి ఫలితం తేజాస్ తేలికపాటి పోరాట విమానం రూపంలో సాకారమైంది. తేజాస్ యుద్ధ విమానం సమర్థత పరంగా పలు విదేశీ యుద్ధ విమానాలకు దీటుగా నిలుస్తుండడంతో, అనేక దేశాలు ఈ విమానంపై ఆసక్తి చూపిస్తున్నాయి. ఇప్పుడు తేజాస్ 2.0పై భారత్ దృష్టి సారించింది. తేజాస్ ను మరింత అభివృద్ధి పరిచే మెగా ప్రాజెక్టుకు తాజాగా కేంద్ర క్యాబినెట్ కమిటీ (భద్రతాపరమైన అంశాలు) ఆమోదం లభించింది.

ఇప్పటికే ఐదో తరం స్టెల్త్ యుద్ధ విమానాన్ని తయారుచేయాలన్న బృహత్ సంకల్పంతో ఉన్న భారత్... తేజాస్ 2.0ను కూడా అభివృద్ధి చేసేందుకు ప్రధాని మోదీ నాయకత్వంలోని క్యాబినెట్ కమిటీ పచ్చజెండా ఊపింది. ఈ భారీ ప్రాజెక్టు వ్యయం రూ.6,500 కోట్లు కాగా, ఇప్పటికే రూ.2,500 కోట్లు కేటాయించినట్టు తెలుస్తోంది.

ప్రస్తుతం ఉన్న తేజాస్ మార్క్-1 పోరాట విమానంలో జీఈ-404 ఇంజిన్లను వినియోగిస్తున్నారు. కొత్తగా అభివృద్ధి పరిచే తేజాస్ మార్క్-2 విమానంలో మరింత శక్తిమంతమైన జీఈ-414 ఇంజిన్లను అమర్చుతారు. ఈ ఇంజిన్లు 98 కిలోన్యూటన్ల శక్తి విభాగానికి చెందినవి. ఆధునికీకరించిన అనంతరం తేజాస్ పోరాట సామర్థ్యం మరింత ఇనుమడిస్తుంది. పోరాట పరిధి పెరగడమే కాదు, అత్యధిక సంఖ్యలో భారీ అస్త్రాలను మోసుకెళ్లే సత్తా ఈ విమానం సొంతమవుతుంది.

కాగా, స్టెల్త్ పరిజ్ఞానంతో కూడిన , రూ.15,000 కోట్ల అంచనా వ్యయం కలిగిన అడ్వాన్స్డ్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ (ఏఎంసీఏ) ప్రాజెక్టు కూడా మరికొన్ని నెలల్లో కార్యరూపం దాల్చేందుకు క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది.

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజుకు మొక్కలు పంపిణీ చేసిన జనసైనికులు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** జనసేన పార్టీ వ్యవస్థాపకులు, జనసేనాని కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా గురువారం జనసేన పార్టీ నాయకులు పార్వతీపురం పట్టణ మెయిన్ రోడ్ లో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా నాయకులు చందక అనిల్ కుమార్, గొర్లి చంటి, రెడ్డి కరుణ, వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, నెయ్యగాపుల సురేష్, గంగిరెడ్ల జగదీష్, వంగలపూడి నాని, మానేపల్లి ప్రవీణ్, భమిడిపాటి చైతన్య, సిరిపురపు గౌరీ శంకర్, ఎం.శివ, బి.కిరణ్, ఆర్.బుల్లి, పి.సంతోష్, తమ్మూడు సాయి, కొల్లెపర తేజ, మిల్కాసాయి, శివారెడ్డి, తిరిమిరెడ్డి వంశీ, మహమ్మద్, పద్మనాభం సంతోష్, పైల లక్ష్మి, శ్రీను ఇందు, ఆగరుమణి తదితరులు మాట్లాడుతూ జనసేనాని పుట్టినరోజు సందర్భంగా ఇప్పటికే వారోత్సవాలు నిర్వహిస్తున్నామని అందులో రక్తదానం, వస్త్ర దానం తదితర కార్యక్రమాలు చేపట్టామన్నారు. దీనిలో భాగంగానే గురువారం పార్వతీపురం పట్టణ మెయిన్ రోడ్డు లోని ప్రతి షాప్ కు మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. మామిడి, జామ, తులసి, ఉసిరిక, రేగు, నేరేడు, మారేడు, మందారం, బొప్పాయి తదితర మొక్కలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అలజంగి జోగారావుని మర్యాద పూర్వకంగా కలుసుకున్న బుడా చైర్ పర్సన్



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అలజంగి జోగారావు నీ పార్వతీపురం గల వారి క్యాంప్ కార్యాలయంలో ఈరోజు మధ్యాహ్నం బుడా చైర్ పర్సన్ శ్రీమతి ఇంటి పార్వతి బొబ్బిలి పట్టణ పార్టీ అధ్యక్షులు ఇంటి గోపాలరావు మర్యాద పూర్వకంగా కలుసుకోవడం జరిగినది. అనంతరం ఎమ్మెల్యే అధ్యక్షతన బుడా చైర్ పర్సన్ సమక్షంలో పురపాలక సంఘం కమీషనర్, అధికారులు, రూరల్ రెవిన్యూ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమీక్షలో బూడా పరిధిలోకి వచ్చే నియోజకవర్గము అభివృద్ధితో పాటు మున్సిపల్ అభివృద్ధిపై ప్రత్యేకంగా చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, బుడా పిఓ, మున్సిపల్ కమిషనర్, టిపివో, ఏంఆర్ఓ, ఏఈ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్పెంటర్లు ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా




**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** భవన నిర్మాణ కార్పెంటర్లు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక పిఠాపురం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా కమిటీ మెంబర్ కె.చిన్న మాట్లాడుతూ. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తు బ్రిటిష్ వాళ్ళ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక హక్కు చట్టాలను రద్దు చేసి కేవలం నాలుగే లేబర్ కోడ్లుగా చేసి బడా పెట్టుబడిదారులకు పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా వారికి లాభాలు వచ్చే విధంగా పనిగంటలు పెంపుదల. చేసేవిధంగా చర్యలు చేపడుతుందని ఈ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు ఎంపీలు ఓటు వేయడం చాలా దుర్మార్గమని అన్నారు వీరికి సామాజిక భద్రత కార్మిక చట్టాలు పనికి తగ్గ వేతనం లభించదు.. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేస్తాము అని చెప్పడం జరిగింది నేటికి కూడా సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయలేదు అలాగే ఎవరైతే భవన నిర్మాణ కార్మికులు ఉన్నారో వారు పెట్టుకున్న వెల్ఫేర్ బోర్డ్ లో విడుదల కాలేదు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు పునశ్చరణ చేయాలి పెండింగ్లో ఉన్న కాలంలో విడుదల చేయాలని. కార్మికులకు .తీవ్రమైన అన్యాయం . చేసే చర్యలు వెంటనే మానుకోవాలని . కార్మికులకు అన్యాయం చేసే నిర్ణయాలు వ్యతిరేకంగా సిఐటియు సిఐటియు నాయకులు గొంతెత్తి అరుస్తుంటే వారి గొంతు నొక్కే ప్రయత్నం చేయడం తగదన్నారుఅన్నారు. వీరి యొక్క సమస్యలు తక్షణం పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు కార్పెంటర్ సంఘం నాయకులు .జి. వీరబాబు..నేరియ్యా. పి .సూరి చక్రం. సత్తిబాబు. శివ. సూర్యనారాయణ వీరబ్రహ్మం .లావరాజు .అప్పారావు. కె. రాము. తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ నిర్వహణపై సమావేశమైన అడ్‌హాక్ కమిటీ



**విజయనగరం:** విజయనగరంలోని ప్రెస్ క్లబ్ నిర్వహణకు సంబంధించి వివిధ వర్గాల జర్నలిస్టులతో ఏర్పడిన అడ్‌హాక్ కమిటీ గురువారం తొలిసారి సమావేశమైంది. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డి. రమేశ్ ఆధ్వర్యంలో తన కార్యాలయంలో జరిగిన తొలి సమావేశానికి పలువురు కమిటీ సభ్యులు హాజరయ్యారు. ప్రెస్ క్లబ్ నిర్వహణ, మెంబర్ షిప్ ప్రక్రియ, నిధుల సమీకరణ.. వినియోగం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రెస్ క్లబ్ సక్రమ నిర్వహణకు సంబంధించి అనుసరించాల్సిన విధానాలపై సభ్యులు తమ సలహాలను, సూచనలను అందజేశారు.

ముఖ్యంగా ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ఇప్పటి వరకు అందుబాటులో ఉన్న నిధులను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి పేరుపై జాయింట్ ఖాతా తెరిచి అందులో జయ చేయవల్సిందిగా అధిక మంది సభ్యులు అభిప్రాయపడ్డారు. మెంబర్ షిప్ ప్రక్రియకు సంబంధించి ప్రాథమికంగా అక్రిడిటేషన్ కలిగి.. ప్రస్తుతం విజయనగరం హెడ్ క్వార్టర్‌లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని, అక్రిడిటేషన్ లేనివారు దరఖాస్తు చేసినట్లయితే అడ్ హాక్ కమిటీ చర్చించి తదుపరి నిర్ణయం తీసుకోవాలని సభ్యులు పేర్కొన్నారు. సభ్యులుగా చేరే వారు రూ.300 కనీస రుసుం చెల్లించాలని కమిటీ సభ్యులు నిర్ణయించారు.

ఆదాయ వనరులపై చర్చించిన కమిటీ సభ్యులు ముందుగా బకాయిలను వసూలు చేయాలని, ప్రెస్ క్లబ్ భవనానికి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సభ్యులు ఏకాభిప్రాయంతో నిర్ణయించారు. కమిటీ తీసుకొనే ఏ నిర్ణయమైనా తదుపరి జారీ చేసే హైకోర్టు ఆదేశాలకు, నిర్ణయాలకు లోబడే ఉంటాయని సభ్యులందరూ మూకుమ్మడిగా పేర్కొన్నారు.

**అతి త్వరలోనే అందుబాటులోకి : డీఐపీఆర్వో రమేశ్**

నగరంలో ఉన్న ప్రెస్ క్లబ్‌ను అతి త్వరలోనే అందరికీ అందుబాటులోకి తీసుకొస్తామని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి పేర్కొన్నారు. గురువారం తన కార్యాలయంలో జరిగిన అడ్ హాక్ కమిటీ సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ కమిటీ సభ్యుల అందరి ఏకాభిప్రాయం మేరకు ప్రెస్ క్లబ్ నిర్వహణలో ముందుకెళ్తామని స్పష్టం చేశారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించి జాయింట్ ఖాతాను తెరిచి ఇప్పటి వరకు అందుబాటులో ఉన్న నిధులను అందులో జమ చేస్తామని చెప్పారు. కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు విధివిధానాలు రూపొందించి మెంబర్ షిప్ ప్రక్రియను నిర్వహిస్తామని వివరించారు.

సమావేశంలో డీఐపీఆర్వో డి. రమేశ్, ఏపీఆర్వో డి. నారాయణరావు, కమిటీ సభ్యులు శివ ప్రసాద్, బూరాడ శ్రీనివాస్, ఎం.ఎం.ఎల్.నాయుడు, కోటేశ్వరరావు, రమేష్ నాయుడు, బీజీఆర్ పాత్రో, గాంధీ, పంచాది అప్పారావు, కె.జె.శర్మ, శేఖర్, రవి చంద్రశేఖర్, అనిల్, సురేష్ కుమార్, ఎంఎస్ఎన్ రాజు, అవనాపు సత్యనారాయణ, వేంకటేశ్వర మహాపాత్రో పాల్గొన్నారు.

## మనీష్ సిసోడియా అరెస్టయితే ? గుజరాత్ లో పెరుగుతున్న ఆప్ ఓట్లశాతం



ఈ ఏడాది గుజరాత్ లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్న ఆప్ కు ఢిల్లీలో డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాపై కేంద్ర దర్యాప్తు సంస్థల దాడులు వరంగా మారుతున్నాయా అంటే అవుననే సమాధానం వస్తోంది. ఢిల్లీలో మద్యం కుంభకోణంపై సీబీఐ సిసోడియా ఇళ్లపై దాడులు నిర్వహిస్తోంది. త్వరలో ఆయన్ను అరెస్టు కూడా చేయబోతోందని సీఎం అరవింద్ కేజ్రీవాల్ తాజాగా జోస్యం చెప్పారు.ఢిల్లీ డిప్యూటీ సీఎం అయిన మనీష్ సిసోడియాపై మద్యం కుంభకోణం పేరుతో సీబీఐ జరుపుతున్న దాడుల వల్ల గుజరాత్ లో ఆప్ ఓట్లు 4 శాతం మేరకు పెరిగాయని సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఇవాళ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదే క్రమంలో సిసోడియాను కేంద్ర దర్యాప్తు సంస్థలు అరెస్టు చేస్తే మరో 6 శాతం ఓట్లు పెరిగే అవకాశం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. తద్వారా తమను కేంద్రం ఎంతగా టార్గెట్ చేస్తే గుజరాత్ తో తమ పార్టీ ఆప్ అంత పుంజుకోవడం ఖాయమనే సంకేతాల్ని ఆయన ఇచ్చారు.

ఢిల్లీలో ఆపరేషన్ కమలం విఫలమవుతుందని నిరూపించడానికి తాము ఢిల్లీ అసెంబ్లీలో విశ్వాస తీర్మానాన్ని తీసుకువచ్చామని కేజ్రీవాల్ తెలిపారు. తమ ఎమ్మెల్యేలు ఎవరూ పక్కకు మారలేదన్నారు. 62 మంది ఆప్ ఎమ్మెల్యేలలో 59 మంది విశ్వాస తీర్మానానికి హాజరయ్యారని, గైర్హాజరైన ముగ్గురిలో ఇద్దరు విదేశాల్లో ఉండగా, మూడో వ్యక్తి సత్యేందర్ జైన్ జైలులో ఉన్నారని కేజ్రీవాల్ తెలిపారు. మొత్తంగా 58 మంది ఎమ్మెల్యేలు విశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారన్నారు. ఒకరు స్వయంగా స్పీకర్ అని తెలిపారు.

## సెప్టెంబర్ 5 న బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతా రామరాజు జిల్లా, పాడేరు :పాడేరు లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ ఆధ్వర్యంలో బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం గురువారం నిర్వహించారు, ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు మాట్లాడుతూ సెప్టెంబర్ 05 న బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి పరశు రామరాజు, ఏం. ఎల్.సి పివిఎన్ మాధవ్ పాల్గొంటారన్నారు, వచ్చే శాసన సభ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురా వేసే విధంగా బీజేపీ పార్టీ శ్రేణులకు మార్గ దర్శనం చేస్తారని తెలిపారు,ఈ కార్యక్రమానికి జిల్లా కార్యవర్గం, మండల అధ్యక్షులు, వివిధ మోర్చాల జిల్లా, మండల అధ్యక్షా, ప్రధాన కార్యదర్శులు తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమం విజయవంతం చెయ్యాలని కోరారు, అనంతరం బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ గిరిజన ప్రాంత అభివృద్ధికి బీజేపీ కేంద్ర ప్రభుత్వం విశేషా కృషి చేస్తుందని తెలిపారు, అల్లూరి సీతా రామరాజు జిల్లా ను కేంద్ర ప్రభుత్వం ఆకాంక్ష జిల్లా గా నమోదు చేసిందని తెలిపారు, ఈ ఆకాంక్ష జిల్లా గా నమోదు ఐనందున మరిన్ని నిధులు వెచ్చించి జిల్లా అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కేంద్రం తన వంతు కృషి చేస్తుందని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వలన గిరిజన గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు,కావున గిరిజన ప్రాంత ప్రజలు ఈ సారి బీజేపీ అవకాశం కల్పించి మన గ్రామాల అభివృద్ధికి సహకరించాలని అన్నారు, ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మఠం శాంత కుమారి, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణ రావు, గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర ఇంచార్జి కురుస రాజారావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు సీనియర్ సిటిజన్ ఐడి కార్డులు పొందవచ్చు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** వృద్ధులు సీనియర్ సిటిజన్ ఐడి కార్డులు పొందవచ్చని విభిన్న ప్రతిభవంతులు, వయోవృద్ధుల శాఖ ఇన్ ఛార్జ్ ఉపసంచాలకులు ఎం. కిరణ్ కుమార్ తెలిపారు. వృద్ధులకు సీనియర్ సిటిజన్ ఐడి కార్డులు పొందుటకు జాతీయ వృద్ధుల హెల్ప్ లైన్ 14567 ని సంప్రదించి తగు సూచనలు పొందవచ్చని అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. సీనియర్ సిటిజెన్ కార్డు దరఖాస్తులు ఎంపిడిఓ కార్యాలయాలలోను, గ్రామ, వార్డు సచివాలయాలలోను అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వయోవృద్ధులు విభిన్న ప్రతిభావంతులు (వికలాంగుల), వయోవృద్ధులు శాఖ కార్యాలయానికి నేరుగా వచ్చినా ఐడెంటిటీ కార్డులను జారి చేసేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్డుల పొందడం కోసం జాతీయ వృద్ధుల హెల్ప్ లైన్ నెంబర్ 14567 లేదా వయోవృద్ధుల శాఖ కార్యాలయానికి 08942240519 ఫోన్ చేసి సమాచారం పొందవచ్చని తెలిపారు.

సీనియర్ సిటిజెన్ కార్డు వల్ల ఉపయోగాలు, ఆర్టీసీ బస్సు ప్రయాణాలలో రాయితీ, బస్సులలో ట్రైన్ లలో వృద్ధులకు ప్రత్యేకంగా కేటాయించిన సీట్లు, తిరుపతి వంటి ప్రముఖ దేవ స్థానాలలో వృద్ధుల క్యూ ద్వారా త్వరితగతిన దైవదర్శనం, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతేక్య వృద్ధుల ఓపి, బ్యాంకులలో వృద్ధుల సేవలు, కొన్ని అత్యవసర సమయాలలో కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడం కోసం 60 సంవత్సరాల వయసు దాటిన వృద్ధులు అందరూ సీనియర్ సిటిజెన్ కార్డు ను ఉపయోగించుకోవాలని ఉపసంచాలకులు ఎం.కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు.

## సెప్టెంబర్ లో 13 రోజులు బ్యాంకులకు సెలవు



ఈ నెల బ్యాంకులు 13 రోజులు మూసి ఉంటాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లోని పండుగలు, ఇతర ముఖ్య దినాల కారణంగా ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంక్ శాఖలు మూసివేయబడి ఉంటాయి.

**ముఖ్యమైన పనులు ముందే చేసుకోండి..**

ఈ క్రమంలో ముఖ్యమైన బ్యాంక్ పనులు ఉన్న వ్యక్తులు తప్పకుండా సెలవుల జాబితాను పరిశీలించుకోవాలి. బ్యాంక్ క్యాలెండర్ ప్రకారం ఉండే వివిధ రాష్ట్రాల్లోని సెలవు దినాలను పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ రోజుల్లో చాలా బ్యాంకులు ఆన్‌లైన్ ద్వారా ఇంటి వద్ద నుంచే పనులు చేసుకునేందుకు వెసులుబాటు కల్పిస్తున్నాయి. ఇప్పుడు బ్యాంక్ సెలవుల పూర్తి జాబితాను తెలుసుకోండి. తద్వారా మీ నగరంలో బ్యాంక్ శాఖ ఏఏ రోజుల్లో మూసి ఉంటాయో ముందుగానే తెలుసుకోండి.

**అంతరాయాలు లేకుండా సేవలు..**

సెలవులు తరచుగా లేదా తక్కువ వ్యవధిలో ఉండవు. బ్యాంకు శాఖలు అందుబాటులో ఉండని సమయంలో ATMలు, నగదు డిపాజిట్లు, ఆన్‌లైన్ బ్యాంకింగ్, క్యాష్ రీసైక్లర్లు, మొబైల్ బ్యాంకింగ్ వ్యవస్థలు పని చేస్తూనే ఉండనున్నాయి. ప్రజలు బ్యాంకు సంబంధిత పనిలో ఎటువంటి సమస్యలను ఎదుర్కోరు. స్థానిక పండుగలను దృష్టిలో ఉంచుకుని సెలవులు నిర్ణయించబడతాయి కాబట్టి ఈ సెలవులు వివిధ రాష్ట్రాల్లో మారవచ్చు.

**సెప్టెంబర్ బ్యాంక్ సెలవులు ఇవే..**

సెప్టెంబర్ 01, 2022: గణేష్ చతుర్థి కారణంగా గోవాలో బ్యాంకులు మూసి ఉంటాయి

సెప్టెంబర్ 04, 2022: ఆదివారం వారపు సెలవు

సెప్టెంబర్ 06, 2022: విశ్వకర్మ పూజ నాడు జార్ఖండ్‌లో బ్యాంకులు మూసి ఉంటాయి

సెప్టెంబర్ 07-08, 2022: ఓనం కారణంగా తిరువనంతపురం, కొచ్చిలో బ్యాంకులు మూసి ఉంటాయి

సెప్టెంబర్ 09, 2022: ఇంద్రజాతలో గాంగ్‌టక్‌లో బ్యాంకులు తెరవబడవు.

సెప్టెంబర్ 10, 2022: శ్రీ నరవనే గురు జయంతి సందర్భంగా తిరువనంతపురం, కొచ్చిలో బ్యాంకులకు సెలవు ఉంటుంది.

సెప్టెంబర్ 11, 2022: ఆదివారం సెలవుదినం.

సెప్టెంబర్ 18, 2022: ఆదివారం కావటంతో బ్యాంకులు మూసివేయబడతాయి.

సెప్టెంబర్ 21, 2022: శ్రీ నారాయణ గురు సమాధి దినోత్సవం సందర్భంగా తిరువనంతపురం, కొచ్చిలోని బ్యాంకులు మూసి ఉంటాయి

సెప్టెంబర్ 24, 2022: నాల్గవ శనివారం కారణంగా బ్యాంకులకు సెలవు

సెప్టెంబర్ 25, 2022: ఆదివారం వారపు సెలవు

సెప్టెంబర్ 26, 2022: నవరాత్రి స్థాపన సందర్భంగా జైపూర్, ఇంఫాల్‌లలో బ్యాంకులకు సెలవు ఉంటుంది

విశాఖ సమాచారమ్
చదవండి చదివించండి
సెల్: 9393949345
8247526179

## పరవాడలో ఘనంగా శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండుగ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రమైన పరవాడ లో శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. వైకాపా రాష్ట్ర సి ఈ సి సభ్యులు పైల శ్రీనివాస రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, టీడీపీ మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తి, మాజీ జడ్పీటీసీ పైల జగన్నాధరావు అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధన ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండారు రామారావు, చుక్క వెంకటరావు, ఇల్లపు ప్రవీణ్, బండారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే బాబ్జి పుట్టినరోజు వేడుకలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి పుట్టినరోజు వేడుకలను గురువారం మొగలిపురం లో వారి స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. పరవాడ మండలం నుంచి టీడీపీ మాజీ జెడ్పీటిసి పైల జగన్నాథరావు, కన్నూరు వెంకటరమణ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గిరి, గోరుపుటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక గణపతిని దర్శించుకున్న మంత్రి అమర్నాథ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గాజువాక లంక గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన 89 అడుగుల భారీ వినాయక విగ్రహాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులోని ఖైరతాబాద్ వినాయక విగ్రహానికి దీటుగా గాజువాకలో కొన్ని సంవత్సరాలుగా గణేశుని విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. విగ్రహ ఏర్పాటుతో పాటు, కార్యక్రమాల నిర్వహణ విషయంలో కమిటీ సభ్యులు ప్రజల మన్ననలు అందుకుంటున్నారని మంత్రి అమర్ నాథ్ అన్నారు. కమిటీ సభ్యులు కోరిన విధంగా విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వ సహకారం అందించామని ఆయన తెలియజేశారు. వినాయక చవితి ఉత్సవాలపై ఎటువంటి ఆంక్షలు విధించలేదని ప్రభుత్వం పదేపదే చెబుతున్నా, ప్రతిపక్షాలు దీన్ని కూడా రాజకీయం చేయడం పట్ల మంత్రి అమర్నాథ్ అసహనం వ్యక్తం చేశారు. 18 రోజుల పాటు ఇక్కడ జరిగే ఉత్సవాలు విజయవంతంగా సాగాలని ఆయన ఆకాంక్షించారు.

## జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో మూడు కోట్ల అవినీతిపై తక్షణమే చర్యలు చేపట్టాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లో జరిగిన మూడు కోట్ల అవినీతిపై తక్షణమే చర్యలు చేపట్టాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విల్లూరు పైడారావు నర్సీపట్నంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్ పర్సన్ చింత కాయల అనిత సన్యాసి పాత్రులు లను తమ నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. రైతుల పాలిట వరంగా విరాజిల్లుతున్న జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో అక్రమాలకు పాటుపడిన అధికారులైన సీఈవో డి వీఎస్ వర్మ జనరల్ మేనేజర్ దాసరి అన్నపూర్ణపైన చట్టపరమైన చర్యలు తీసుకొని మూడు కోట్ల రూపాయలు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. వారిని తక్షణమే ఉద్యోగాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నందు ఆర్థికపరమైన అవకతవకలు జరిగిన మీదట ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘముల రిజిస్టర్ గుంటూరు వారి ఉత్తర్వుల ద్వారా బ్యాంకు లావాదేవీలపై సెక్షన్ 51 ప్రకారం విచారణ జరిపించాలని డిప్యూటీ రిజిస్టర్ జి గోవిందరావును నియమించగా విచారణ పూర్తిస్థాయిలో జరగలేదని ఇంకా చాలా అక్రమాలు ఉన్నాయనిఅన్నారు విచారణ రిపోర్టును బ్యాంకుకు పంపించగా చట్టవిరుద్ధంగా గత పాలకవర్గంలో అధ్యక్షుడిగా ఉన్న ఉప్పలపాటి సుకుమార వర్మ తండ్రి ఉప్పలపాటి వెంకటరమణమూర్తి రాజు (కన్నబాబు)ఎమ్మెల్యేకు ఎలా వెళ్లిందని ఆయన ప్రశ్నించారు ఈ విషయమై డిసిసిబి చైర్ పర్సన్ చింతకాయల అనిత సన్యాసి పాత్రుడుకు వినత పత్రం అందజేసి వివరించగా పరిశీలన చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పైడారావు తెలిపారు.

## ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీం అమలు చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉద్యోగులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు తక్షణమే సీపీఎస్ రద్దు చేయాలని ఏఐటీయూసీ, సిఐటియు నాయకులుడిమాండ్ చేశారు.స్థానిక దొడ్డి.రామునాయుడు భవనంలో గురువారం జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర సమితిసభ్యులు కోన.లక్ష్మణ, జిల్లా కన్వీనర్ వై.ఎన్ భద్రం, సీఐటీయూ నాయకులు శ్రీనివాసరావు, రైతుసంఘం నాయకులు కోరోబిల్లి .శంకర్రావు, బాలకృష్ణ, ఏఐటీయూసీ నాయకులు మత్తుర్తి. సూరిబాబు, పాల్గొన్నారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఓపిఎస్ సాధనకోసం ఉద్యోగుల చేస్తున్న ఆందోళనకు కార్మికసంఘాలు సంఘీభావం తెలిపాయి. ఉద్యోగవర్గాలు వర్గాలపై ప్రభుత్వ నిర్బంధాన్ని కార్మిక సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు వైసిపి గెలిపించి అధికారంలోకి చేపట్టిన వారం రోజుల్లో సిసిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేస్తామని పాదయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు ఇచ్చిన హామీని బుట్ట దాఖలుచేశారని కార్మిక సంఘాలు నాయకులు విమర్శించారు .కమిటీలు చర్చల పేరుతో మూడేళ్లుగా మోసం చేస్తూ వచ్చిన జగన్ ఇప్పుడు జిపిఎస్ పేరుతో కొత్త డ్రామాలు చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగులు చలో విజయవాడ పిలుపును భగ్నం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్బంధం విధానాలను అవలంబిస్తుందని అన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయుల వద్ద భారీగా పోలీసులు మొహరించి గృహ నిర్బంధాలు చేయడం దుర్మార్గమన్నారు ఎన్నికల హామీని అమలు చేయమనడం అన్యాయం ఎలా అవుతుందని ప్రశ్నించారు. తీవ్రవాదులు అరాచక శక్తులు రౌడీ షీటర్ల మాదిరిగా గా ఉపాధ్యాయ ఉద్యోగులను చూడడం తగదన్నారు. ఉద్యోగులపై నిర్బంధాన్ని విడనాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ముఖ్యమంత్రినకి విజ్ఞప్తి చేశారు.

## అనకాపల్లిలో వివిధ ఆకృతులలో ఆకట్టుకుంటున్న ప్రతిమలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వినాయక పర్వదిన సందర్భంగా అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయంలో వినాయక చవితి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయం బేడా మండపంలో గణేశుని ఏర్పాటు చేసి వేల రూపాయల ఖర్చుతో అతిపెద్ద పాలిని స్వామి వారి కోసం ఏర్పాటు చేశారు. వేద పండితులు వినాయక చవితి కదా విధానాన్ని భక్తులకు సవివరంగా తెలుపుతూ వినాయక పూజను ఘనంగా నిర్వహించారు. నూకాంబిక అమ్మవారి వడిలో కృష్ణ అవతారంలో వినాయకుడు విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అలాగే రుద్రాక్షలతో రూపొందించిన వినాయకుడు విగ్రహం కూడా భక్తులను ఆకట్టుకుంది. పట్టణంలో ప్రజలు బుధవారం భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వివిధ ఆకృతులలోని వినాయక ప్రతిమలు ప్రజలు నాకట్టుకున్నాయి. సాయంత్రం వినాయకుల నిమజ్జన కార్యక్రమంతో పట్టణ మెయిన్ రోడ్డు జన సందోహంతో కళకళలాడింది. వినాయక నిమజ్జన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఆడారి కుమారస్వామి ఆళ్ల నాగేశ్వరరావు ఈ కార్యక్రమాలను పర్యవేక్షించి వినాయక విగ్రహ ఊరేగింపు నిర్వహకులకు స్వాగతం తెలిపారు. శారదా నది వద్ద వినాయకుని నిమజ్జనం చేసేందుకు తరలివచ్చిన భక్తులతో శారద ఘాట్ రద్దీగా మారింది. టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ఎస్సై రామకృష్ణ శారద ఘాట్ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు

# విశాఖ విధ్వంసం, ద్రోహపూరిత ప్రకటనలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** "విశాఖ నగరానికి దేశంలో అత్యున్నత స్థాయికి చేరేందుకు అవసరమైన లక్షణాలన్నీ ఉన్నాయని, నగరాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేసేందుకు వైజాగ్-2030 డాక్యుమెంట్ ను రూపొందిస్తామని" బిజెపి రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, ఇతర బిజెపి నేతలు మీడియా సమావేశంలో ప్రకటించారు. ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రజల ప్రాతినిధ్యం వలన విశాఖ అభివృద్ధి చెందిందని ఈ సమావేశంలో పేర్కొన్నారు.విశాఖ ప్రత్యేకత, ప్రభుత్వ రంగ సంస్థల ప్రాధాన్యత గురించి ఇప్పటికి బిజెపికి నేతలకు జ్ఞానోదయం కలిగింది.

విశాఖపట్నం సమగ్ర అభివృద్ధికి వైజాగ్ 2030 డాక్యుమెంట్ పేరుతో మరోసారి మోసానికి తెరలేపారు.

ఎంపీ గారు ,బిజెపి నేతలు డాక్యుమెంట్లు తయారు చేయడం కాదు . రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయరు?ప్రత్యేక హెూదా, విభజనచట్ట హామీలు, వెనుకబడిన ఉత్తరాంధ్రకు ప్రత్యేక నిధులు కోసం పార్లమెంట్లో ఎందుకు గళం ఎత్తరు? లక్షమందికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి కల్పిస్తున్న స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని ఎందుకు అడ్డుకోరు?పేరుకు విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్ ప్రకటించి, అత్యంత ఆదాయం సమకూరుస్తున్న వాల్తేర్ రైల్వే డివిజన్ ను విశాఖ నుండి రాయగడకు కేంద్ర బిజెపి ప్రభుత్వం తరలిస్తుంటే ఎందుకు నోరు విప్పలేదు?లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు, డివిడెంట్ల రూపంలో లక్షల కోట్ల రూపాయలుచెల్లిస్తూ, బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కల్పిస్తూ, విశాఖ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఎల్ఐసి, బ్యాంకులు, ఇన్సూరెన్స్, పోర్టు, బిఎస్ఎన్ఎల్, రైల్వే, రక్షణ రంగం, పోస్టల్, విద్యుత్తు, ఎయిర్ ఇండియా తదితర ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించి, కార్పొరేట్లకు తెగ నమ్ముతుంటే మన్ను తిన్న పాముల ఎందుకు ఊరుకుంటున్నారు ? కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం విశాఖపట్నం అభివృద్ధిని ధ్వసం చేస్తుంటే ఎంపీ, బిజెపి నాయకులు డాక్యుమెంట్లు రూపొందించే పేరుతో ఎవరిని మోసం చేస్తారు?

రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు గురించి బిజెపి నాయకులు మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించడం అవుతుంది.

రైతుల ఆత్మహత్యల పాపంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రధాన వాటాదారు కాదా! అని సిపిఎం పార్టీ ప్రశ్నిస్తున్నది.జివిఎల్ నరసింహారావు గారికి బిజెపి నేతలకు దమ్ము ,ధైర్యం ఉంటే స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు సాధించాలి.మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న విద్యుత్తు ప్రైవేటీకరణ చట్టాన్ని నిలువరించాలి. పార్లమెంట్లో మోడీ గారికి భజన చేస్తూ ఇక్కడ రైతుల ఆత్మహత్యలపై మొసలి కన్నీరు కారిస్తే ఏం ప్రయోజనం జివిఎల్ గారు! రైతుల ఆత్మహత్యలకు మోడీ, జగన్ ప్రభుత్వాలు రెండు కారణమన్నది వాస్తవం కాదా! ఇప్పటికైనా ఎంపీ, బిజెపి నేతలు విశాఖ ప్రజలను వంచించడం ఆపి విశాఖకు, ఉత్తరాంధ్రకు ,ఆంధ్ర రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజల పక్షాన నిలవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది. డాక్యుమెంట్లు నాటకానికి తెరదించి,విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ , ప్రభుత్వ రంగ సంస్థలు, వాల్తేర్ రైల్వే డివిజన్ రక్షణ, విభజన చట్ట హామీలు అమలుకు చిత్తశుద్ధితో కృషి చేయాల్సిందిగా హితవు పలుకుతున్నాం.

## మృతురాలి కుటుంబానికి 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి



**పాడేరు (చింతూరు), (విశాఖ సమాచారమ్):** కారం. సంధ్య (10)సం. ఏసుబాబు,కుయుగురు, గ్రామనికి చెందిన బాలిక అనారోగ్యంతో మృతిచేందిన కుటుంబానికి 10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీగా ఆసుపత్రిగా అభివృద్ధి పరిచి అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో పర్మినెంట్ డాక్టర్ ను నియమించాలి బిజెపి చింతూరు మండల అధ్యక్షులు దాసరి రమణారెడ్డి అధ్యక్షత ధర్నా జరిగింది ఏరియా అస్పత్రి చింతూరు ముందు ధర్నా ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకయ్య మాట్లాడుతూ ఏజెన్సీలో డాక్టర్లు లేక రంపచోడవరం, కాకినాడ వెళ్లలేక తెలంగాణ రాష్ట్రం వెలితే వైద్యం అందక వీలిన మండలాల్లో ప్రజల ప్రాణాలు కోల్పోతున్నారని ఈ విషయమై వైసీపీ ప్రభుత్వం దాని ఎంపీ ఎమ్మెల్యేలు స్థానిక నాయకులు వారి బాధ్యత వహిస్తున్నారు వీలీన మండలాల్లో 23 డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని రోజు ఒక డాక్టర్ ని వారం ఒక డాక్టర్ని ఇన్చార్జిలు గా వద్దని పర్మనెంట్ డాక్టర్లు నియమించాలని వరద కారణంగా మలేరియా డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాలు తీవ్రతరం అవుతుందని ప్రకటించి అన్ని రక్త పరీక్షలు ఉచితంగా అందించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో లు, కారం. సంధ్య మృతిపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శులు కారం. దారయ్య, తుర్రం.అశోక్ కుమార్,( గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు) మడకం.జానయ్య (జిల్లా కార్యవర్గ సభ్యులు),ఉయిక. రతయ్య, ( వి.ఆర్.పురం మండల ప్రధాన కార్యదర్శి)సోడే.సత్యవతి, సవలం. ముత్తయ్య, రామకృష్ణ, రామయ్య, మంగమ్మ, టి. కాంతమ్మ పి. జయసుధ తదితరులు పాల్గొన్నారు.

## సరికొత్త పెరిపెరి చికెన్‌ను సమర్పిస్తున్న కెఎఫ్‌సి

**నేషనల్, (విశాఖ సమాచారమ్):** కెఎఫ్‌సి ఇండియా ఇప్పుడు 'స్పైసీ' సర్‌ప్రైజ్‌ను తీసుకు వచ్చింది లేదా దాన్ని తమ బకెట్ ఆఫ్ చికెన్‌లో అందుబాటులోకి తీసుకు వచ్చింది! సరికొత్త కెఎఫ్‌సి పెరి పెరి చికెన్-క్రిస్పీ, జ్యూసీ కెఎఫ్‌సి చికెన్‌ను రుచికరమైన పెరిపెరి స్ప్రింక్‌ల్‌తో తీసుకు వచ్చింది. ఈ రుచికరమైన ట్విస్ట్ హాట్ అండ్ క్రిస్పీ చికెన్ అండ్ చికెన్ స్ట్రిప్స్ వేరియంట్లలో లభిస్తుంది మరియు మీరు తిన్న వెంటనే మసాలా ఘుమఘుమల కిక్ భరోసా ఇస్తుంది. చాలా వరకు ఇతర ఆఫర్లు ఎక్కువ మసాలాతో కూడి ఉండగా అవి మీ కళ్లలో నీటిని తెప్పిస్తాయిబీ లేదా మసాలా రుచి కోరుకునేలా చేస్తాయి. అయితే కల్నల్ స్యాండర్స్ పరిపూర్ణంగా మాసాలా కలిగిన పెరి పెరి చికెన్-నమక్ న జ్యాదా తీసుకు వచ్చారు! ఇంకేంటి, సూపర్ స్టార్ అల్లు అర్జున్ ఈ సరికొత్త ఆఫర్‌ను వారి సిగ్నేచర్ స్టైల్-స్పైస్ కరక్ట్ హై బాస్! ద్వారా ప్రతిబింబిస్తారు. కెఎఫ్‌సి నుంచి ఈ లిమిటెడ్ టైమ్ ఆఫర్ దేశంలోని అన్ని కెఎఫ్‌సి రెస్టారెంట్లలో లభిస్తుంది మరియు కెఎఫ్‌సి యాప్ మరియు వెబ్‌సైట్ల ద్వారా డెలివరీ లభిస్తుంది. ఆఫ్రికన్ బర్డ్స్ ఐ చిలి స్పూర్తి పొందిన పెరిపెరి స్ప్రింక్‌ల్‌తో మీ కెఎఫ్‌సి అత్యుత్తమైన దానిలా చేసేందుకు మసాలా రుచిని చేర్చుతుంది. ఈ ప్రత్యేక మెరుపుతో కూడి ఎరుపు వర్ణం మరియు పెరిపెరికి ఉన్న దృఢమైన సువాసన, కరకరగా, క్రంచీ కెఎఫ్‌సి చికెన్‌తో మిమ్మల్ని మసాలా సంతోషానికి తీసుకువెళుతుంది. మీరు పెరి పెరి చికెన్ బకెట్ అన్ని కెఎఫ్‌సి రెస్టారెంట్లలో డైన్-ఇన్ మరియు టేక్ అవే లభిస్తుంది. కనుక, మీరు ఉత్సాహంతో ఉన్నట్లయితే, మీ కోరికను పెరి పెరి చికెన్‌తో మరియు లెట్స్ కేఎఫ్‌సితో అనేయండి!

## మోతీలాల్ ఓస్వాల్ ప్రైవేట్ ఈక్విటీ, ఇండియా ఎస్ఎంఈ మరియు మోతీలాల్ ఓస్వాల్ ఫిన్వెస్ట్ లిమిటెడ్ ద్వారా నిర్వహించబడే నిధులు సింపోలో గ్రూపులో పెట్టుబడులు పెట్టాయి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అమ్మకాలు, సేవలు మరియు అత్యాధునిక సాంకేతిక ఉత్పత్తి సౌకర్యాల్లో కొత్త పెట్టుబడుల ద్వారా భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న లగ్జరీ మరియు ప్రీమియం టైల్స్ మార్కెట్ లో వాటాను విస్తరించడం మరియు చొచ్చుకుపోవడంలో సింపోలో గ్రూపుకు మద్దతు ఇవ్వడానికి ప్రముఖ భారతీయ ఆర్థిక సంస్థలు 66 మిలియన్ డాలర్లు కట్టుబడి ఉన్నాయి.

విశాఖపట్నం : ఇండియా బిజినెస్ ఎక్సలెన్స్ ఫండ్ - IV, మీ% ఆల్టర్నేట్ ఇన్వెస్ట్ మెంట్ ఎడ్వైజర్స్ ప్రయివేట్ లిమిటెడ్ ("MOPE") ద్వారా నిర్వహించబడే మరియు సలహా ఇవ్వబడే ఫండ్, ఇండియా SME ఇన్వెస్ట్ మెంట్స్ - ఫండ్ I మరియు మోతీలాల్ ఓస్వాల్ ఫిన్ వెస్ట్ లిమిటెడ్ లు భారతదేశపు అతిపెద్ద లగ్జరీ మరియు ప్రీమియం టైల్స్ తయారీదారు అయిన సింపోలో గ్రూపులో 66 మిలియన్ డాలర్ల పెట్టుబడిని పూర్తి చేశాయి. సింపోలో గ్రూప్ లో ఫ్లాగ్ షిప్ కంపెనీ సింపోలో విట్రిఫైడ్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు నెక్సియన్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ ఉన్నాయి.

2008 లో స్థాపించబడిన, సింపోలో విట్రిఫైడ్ ప్రైవేట్ లిమిటెడ్ భారతదేశంలో ప్రీమియం టైల్స్ విభాగంలో మార్కెట్ లీడర్ గా ఉంది, మొదటి తరం వ్యవస్థాపకుడు జితేంద్ర అఘరాచే ప్రోత్సహించబడింది మరియు ఇది మోర్బి, గుజరాత్ కేంద్రంగా ఉంది, ఇది ప్రపంచంలోని అతిపెద్ద టైల్స్ తయారీ జిల్లాలలో ఒకటి. 1,100ం డీలర్ల యొక్క బలమైన నెట్ వర్క్ మరియు 50కి పైగా దేశాలకు ఎగుమతులతో సింపోలో పాన్ ఇండియా ఉనికిని కలిగి ఉంది.2015 లో స్థాపించబడిన నెక్సియన్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్, సింపోలో ప్రమోటర్లు మరియు ప్రమోటర్లు మరియు ఎమిల్సెరామికా SPA యొక్క మాజీ యజమానుల మధ్య ఒక JV, ఇది 1961 లో స్థాపించబడిన ఇటాలియన్ కంపెనీ మరియు లగ్జరీ టైల్స్ విభాగంలో ప్రపంచ నాయకులలో ఒకటి. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన, సింపోలో మరియు నెక్సియన్ లు భారతీయ టైల్స్ మార్కెట్ యొక్క హై-ఎండ్ సెగ్మెంట్ లో అతిపెద్ద ప్లేయర్ గా ఉన్నాయి, FY 2022లో USD 150 మిలియన్ ల ఆదాయంతో.

## స్కోడా ఆటో భారతదేశంలో అత్యధిక ఉత్పాదక సంవత్సరాన్ని నమోదు చేసింది

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 2022 మొదటి 8 నెలల్లో 37,568కార్లను విక్రయించింది, ఇది కంపెనీ యొక్క భారతదేశ ప్రయాణంలో మునుపెన్నడూలేని విధంగా అత్యధికం

4,222 కార్లు ఆగస్టు 2022లో విక్రయించబడ్డాయి

ఆగస్టు 2021 కంటే సంవత్సరానికి 10% వృద్ధి

జనవరి 2022 నుండి ఆగస్టు 2022 వరకు రికార్డ్ ఫీట్ సాధించబడింది, ఇంకా పావు వంతు కంటే ఎక్కువ సమయం ఉంది

గతంలో అత్యధికంగా 2012లో 34,678 కార్లు విక్రయించబడ్డాయి

కంపెనీ ఇప్పటికే H1 2022లో 2021 వార్షిక అమ్మకాలను అధిగమించింది.

స్కోడా ఆటో ఇండియా, 2022లో రికార్డ్ - బ్రేకింగ్ త్రైమాసికం మరియు రికార్డ్-బ్రేకింగ్: H1, అమ్మకాలలో రికార్డు-బ్రేకింగ్ నెలలను చూసిన తర్వాత, మరో సేల్స్ రికార్డును బద్దలు కొట్టింది. భారతదేశంలో 20కు పైగా సంవత్సరాల వారసత్వంలో అత్యధిక సంఖ్యలో కార్లను విక్రయించడం జరిగింది.

ఆగస్ట్ 2022లో కంపెనీ 4,222 కార్లను విక్రయించింది, ఆగస్ట్ 2021లో విక్రయించిన 3829 కార్ల కంటే 10% పెరిగింది. ఈ 3829 కార్లు 2022కి 37,568స్కోడా ఆటో ఇండియా మొత్తం అమ్మకాలను చేరుకున్నాయి. ఇంకా పావు వంతు కంటే ఎక్కువ సమయం మిగిలి ఉంది. ఈ 37,568 కార్లు భారతదేశంలో స్కోడా ఆటోకు 2022ని అతిపెద్ద ఉత్పాదక సంవత్సరంగా మార్చాయి. 2012లో విక్రయించబడిన 34,678యూనిట్లతో కంపెనీ మునుపటి కంటే అత్యుత్తమమైన అమ్మకాలను చూసింది. ఈ ఘనత జర్మనీ మరియు చెక్ రిపబ్లిక్ తర్వాత భారతను ప్రపంచవ్యాప్తంగా స్కోడా ఆటో యొక్క మూడవ అతిపెద్ద మార్కెట్ చేసింది.

# అర్హులు సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకునేలా చూడాలి

## వాలంటీర్లకు మంత్రి అమర్నాథ్ దిశా నిర్దేశం





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రిగుడివాడఅమర్నాథ్ వాలంటీర్లకు సూచించారు. అలాగే అర్హులైన వారు ఇంకా పథకాల కోసం దరఖాస్తు చేసుకోకుంటే, అటువంటి వారిని గుర్తించి వాలంటీర్లు దగ్గరుండి దరఖాస్తులు చేయించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. అనకాపల్లి మండలం కూండ్రం గ్రామంలో గురువారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ఆయన ప్రతి గడపకు వెళ్ళి పథకాలు నేరుగా ఇళ్లకు అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది కొన్ని పథకాలు తమకు ఇంకా అందటం లేదని మంత్రి అమర్నాథ్ కు తెలియ జేయడంతో వెంటనే అక్కడున్న వాలంటీర్లని పిలిచి, వారి అర్హతలు పరిశీలించి పథకాలు అందేలా చూడాలని ఆదేశిం చారు. మరికొంతమంది లబ్ధిదారులు జగన్మోహన్రెడ్డి అంద జేస్తున్న పథకాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. పథకాలు అందు కున్న ప్రతి ఒక్కరూ 8296082960 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చే టట్టు చూడాలని మంత్రి అమర్నాథ్ వాలంటీర్లను ఆదేశించారు.

ఇదిలా ఉండగా మంత్రి అమర్నాథ్ ఈ గ్రామాల్లో రెండు అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా కిచెన్ లోకి వెళ్లి అక్కడ ఆహారపదార్థాలను తనిఖీ చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రంలో ఉన్న స్టాక్ రిజిస్టర్లు ఆయన పరిశీలించారు. అలాగే సామాజిక కార్యక్రమాల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులకు జరుగుతున్న సీమంతం కార్యక్రమాల్లో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మంత్రి అమర్నాథ్ కు ఘనస్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు, సేనాపతి పెంటారావు, ఎలమంచిలి చిన్న రమణ, సేనాపతి నాగమణి, సేనాపతి శేఖర్, ఎం ప్రభాకర్, మధు,మలసాల కిషోర్,రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలకా రవి, గున్నయ్య నాయుడు,అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరకా సోమినాయుడు, అనకాపల్లి మండల కార్యదర్శి బిశెట్టి జగన్, పెద్దిశెట్టి గోవింద్, అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శోభ, ఎండిఓ చంద్రశేఖర్, ఎంఈఓ దివాకర్, డీ ఇ వేణుగోపాలరావు , సిడిపిఓ కాసులమ్మ, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసి మేయర్, కమిషనర్‌ను కలిసిన జలంధర్ జర్నలిస్టులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ వారి ప్రెస్ & ఇన్ఫర్మేషన్ బ్యూరో తరపున జలంధర్ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విచ్చేసిన జర్నలిస్ట్ బృందంతో మేయర్, కమిషనర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ జివిఎంసి నగరంలో చేపడుతున్న ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై వివరించారు. విశాఖ నగరంలో దాదాపు 5.80 లక్షల హౌస్ హోల్డర్స్, 24 లక్షల జనాభా, ప్రతి రోజూ 35 వేల మంది పర్యా టకులు నగరానికి వస్తుంటారని తెలిపారు. అందమైన విశాఖ నగరానికి ఎంతో మంది పర్యాటకులు వస్తారని, వారికి మంచి ఆహ్లాదకరమైన వాతా వరణం కల్పించడం జరుగుతుందని తెలిపారు. నగరంలో ముఖ్యంగా భారత దేశంలో ప్రప్రథమంగా నీటిపై తేలియాడే ఫ్లోటింగ్ సోలార్ వ్యవస్థను ఏర్పాటుచెయడమైనదన్నారు. పారిశు ధ్యం నిర్వహించుటకు సుమారు ఐదు వేల మంది కార్మికులు పని చేస్తున్నారని, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా "క్లాప్" వాహనాల ద్వారా ప్రతి రోజూ ఇంటింటి నుండి తడి - పొడి చెత్త సేకరణ జరుగుతుందని, అలా సేకరించిన వ్యర్థాలను కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు తరలించి తద్వారా విద్యుత్ ఉత్పత్తి, ఎరువులు, బ్రిక్స్ మొదలైనవి తయారు చేయుటకు ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు.

భూగర్భ మురుగునీటిని ఎస్టిపి ద్వారా శుద్ధి చేసి వివిధ పరిశ్రమలకు, మొక్కలకు వినియోగించడం జరుగుతుందని, అలాగే పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని జూన్ 5వ తేదీ నుండి నగరంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించడమైనదని, ఈ కార్యక్రమానికి వెల్ఫేర్ అసోసియేషన్, స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థలు, సోషల్ మీడియా, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఐదు వేల మంది విద్యార్థులు స్వయంగా తయారు చేసిన క్లాత్ బ్యాగ్ లను ఉద్దేశించి దేశ ప్రధాని మోడీ "మన్ కీ బాత్" కార్యక్రమంలో విశాఖ నగరానికి ప్రశంసలందించారని తెలిపారు. 22 వేల మంది వాలంటీర్లతో ఆగస్టు 26వ తేదీన అతి పెద్ద విశాఖ సాగరతీర పరిశుభ్రత కార్యక్రమం చేపట్టడం జరిగిందని, తద్వారా అనేక రికార్డులు, ఘనతలను జివిఎంసి సాధించారని, రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి స్వయంగా నగరానికి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని దీన్ని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రం మొత్తం ప్లాస్టిక్ బ్యానర్ ల నిషేధాన్నిముఖ్యమంత్రి ప్రకటించారని తెలిపారు.

ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ మార్గంగా వస్త్ర, నార, కాగితపు వస్తువులతో తయారు చేసిన బ్యాగులను, ప్లేట్లను ఎకో బజార్ ద్వారా మూడురోజులలో అవగాహన కార్యక్రమం నిర్వహించామని, నగరంలో ఉన్న మాల్సులలో, బజార్లలో, రైతు బజార్లు తదితర ప్రాంతాలలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు కల్పించమని, ప్రజా ప్రతినిధులు లను కలుపుకొని సచివాలయాల ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ను ఉపయోగించకుండా మట్టితో తయారు చేసిన గణపతి ప్రతిమలను నగర ప్రజలు ఉపయోగించే విధంగా అవగాహన కల్పించామని, వినాయక ప్రతిమలు నిమజ్జనం కొరకు మొబైల్ గణేష్ నిమజ్జన నీటి తొట్టెలను పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసి జల కాలుష్యం నివారించమని, అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి సోమవారం నగర మేయర్ ఆర్టీసీ బస్సులోను, కమిషనర్ సైకిల్ పైన ప్రయాణిస్తున్నారని, సిబ్బంది ప్రజా రవాణా లను ఉపయోగించి తమ తమ విధులకు హాజరవుతున్నారని వివరించారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో వివిధ స్థాయిలో ర్యాంకులు సాధించామని వారికి వివరించారు.

# భవిష్యత్ ఆవిష్కర్తలను తయారు చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భవిష్యత్ ఆవిష్కర్తలను తయారు చేయాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఏయూలోని అమెరికన్ కార్నర్‌లో రెండు రోజుల ఇంక్యుబేటర్ మేనేజర్స్ ట్రైనింగ్ ప్రోగ్రాంను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఇంటర్నెట్ ప్రపంచ స్వరూపాన్ని మార్చివేసిందన్నారు. ఇంటర్నెట్ అందరికీ అందుబాటులోనికి రావడం వెనుక జరిగిన పరిశోధనను ఒక్కసారి గుర్తుచేసుకోవాలన్నారు. కంప్యూటర్‌తో పరిచయం లేని వ్యక్తులు సైతం ఎంతో ప్రభావంతమైన మార్పులకు ఆధ్యులుగా నిలచిన సంఘటనలను ఉదహరించారు. నేటి తరానికి ఆవిష్కర్తలుగా మార్చడానికి అవసరమైన మార్గాన్ని నిర్మించామన్నారు. ఆలోచనే నేడు నిజమైన సంపదగా నిలుస్తుందనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఇంక్యుబేషన్, ఇన్నోవేషన్‌కు అనువైన పరిస్థితుల కల్పన చేయడం ప్రధానమన్నారు. భవిష్యత్ ఆవిష్కర్తలు సమాజం నుంచి, యువతనుంచి రావాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు విశ్వవిద్యాలయాలు సమన్వయం చేస్తూ పనిచేయడం ఎంతో అవసరమన్నారు.నేడు ఆలోచనే విలువైన పెట్టుబడిగా నిలుస్తోందన్నారు. టెక్నికల్, నాన్ టెక్నికల్ విద్యార్థులు సైతం తమ ఆలోచలు పెట్టుబడిగా అభివృద్ధిని సాధించడం వీలవుతోందన్నారు.

కార్యక్రమంలో డేవిడ్ జోయిల్, ఏసిఐఆర్ వ్యవస్థాపకుడు ఎరిక్ అజులే, యుఎస్ కాన్సులేట్ ప్రతినిధి జోయ్ క్రిష్టోఫర్, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమర్జనాల్లో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు చేపట్టండి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు సెప్టెంబరు 1న పోలీసు అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి, గణేష్ నిమజ్జనాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వినాయక నిమజ్జనం జరిగే ప్రదేశాలను, వినాయక విగ్రహాలు ఊరేగింపుగా నిమజ్జనానికి వెళ్లే మార్గాలను అధికారులు ముందుగా సందర్శించి, జాగ్రత్తలు చేపట్టాలన్నారు.వినాయక నిమజ్జనాలు ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు శాఖ తోపాటు, మునిసిపాలిటి, పంచాయతీ, రెవెన్యూ, విద్యుత్ , అగ్నిమాపక శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. నిమర్జనం జరిగే ప్రాంతాల వద్ద బ్యారీకేడింగ్, ఈతగాళ్లను, లైటింగ్ ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో ఎటువంటి అపశ్రు తులు, ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశించారు. అనంతరం, జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు వినాయక నిమర్జనం నిర్వహించే తోటపల్లి ప్రాంతంలో నాగావళి నదీ పరివాహక ప్రాంతంను సందర్శించి, అధికారులకు భద్రతాపరమైన పలు సూచనలు చేశారు.ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో అదనపు ఎస్పీ ఓ.దిలీప్ కిరణ్, ఎస్బి సిఐ ఎన్.శ్రీనివాసరావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నార్తులకు అన్నదానం - ఛారిటీ బాక్సు ఉదారత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అన్నార్తులకు ఛారిటీ బాక్సు అండగా నిలిచింది. నిరాశ్రయులకు మేమున్నామంటూ ముందుకు వచ్చింది. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులపై కనికరం చూపించింది. నెలవారీ కార్యక్రమంలో భాగంగా ఛారిటీ బాక్సు ఆధ్వర్యంలో గురువారం నగరంలోని పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా తాటిచెట్లపాలెం దగ్గర గ్రీన్ బెల్ట్‌లో నివాసం ఉంటున్న నిరుపేదలకు అన్నదానం చేశారు. అక్కడ నుంచి బీచ్‌రోడ్డు, సిరిపురం, ఆర్టీసీ కాంప్లెక్సు, మద్దిలపాలెం, శివాజీపాలెం తదితర ప్రాంతాల్లో అభాగ్యులకు అన్నదానం చేశారు. ఇక అక్కడ నుంచి నేరుగా పెదవాల్తేరులోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో ఉన్న నిరాశ్రయులకు భోజనం ప్యాకెట్స్ అందజేశారు.

ఈ సందర్భంగా ఛారిటీ బాక్సు సభ్యురాలు మదీనా బీబీ (మున్నీ) మాట్లాడుతూ ఛారిటీ బాక్సు అనేది ఒక సేవా సంస్థ అన్నారు. ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టేందుకే ఈ గ్రూపు ఏర్పాటైందన్నారు. ఈ గ్రూపులో విభిన్న వర్గాల వారు ఉండటం విశేషమని పేర్కొన్నారు. గ్రూపులోని సభ్యుల స్పందన అద్వితీయమన్నారు. సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించడం ముదావహం అన్నారు. పుట్టిన రోజులు, పెళ్లి రోజులు, ఇతర శుభ కార్యాలు చారిటీ బాక్సుతో జరుపుకోవడం గ్రూపు సభ్యుల ఉదారతకు నిదర్శనమన్నారు. అందులో భాగంగా ఈరోజు గ్రూపు సభ్యులు శివాజీ కుమార్తె పుట్టిన రోజును పురస్కరించుకొని అన్నదానానికి ఆర్థిక సహకారం అందించారన్నారు.

ఛారిటీ బాక్సు సభ్యులు కొంతం శివాజీ ప్రసాద్ మాట్లాడుతూ ఛారిటీ బాక్సు తరుపున సేవా కార్యక్రమాలు నగరంలోని పలు ప్రాంతాలలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గ్రూపు సభ్యులు కొప్పుల భాస్కరరావు ఆధ్వర్యంలో అమలాపురంలో నెలలో రెండు సార్లు అన్నదానం చేస్తున్నామన్నారు. ఛారిటీ బాక్సు సేవా కార్యక్రమాలు ఇప్పటి వరకు రాష్ట్రంలోని పలు చోట్ల నిర్వహించామని తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, గుంటూరు, ప్రకాశం, అనంతపురం, హైదరాబాదు తదితర జిల్లాల్లో నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దౌలూరు శంకరరావు, పీతల రవికుమార్, మహమ్మద్ హలీం బాషా, మీసాల రేఖ, దశరథరావు, లక్కోజు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సిపిఎస్ రద్దుచేసి, ఓ పి ఎస్ అమలు చేయాలని స్టీల్ సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శి జె అయోధ్యరామ్, వైటీ దాస్ డిమాండ్ చేశారు. నేడు స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ప్రధాని పరిపాలన భవనం ఎదుట ఈ డిమాండ్ పై ధర్నా నిర్వహించారు.

ఈ ధర్నాను ఉద్దేశించి స్టీల్ సిఐటియు అధ్యక్షులు జె అయోధ్యరామ్ మాట్లాడుతూ నాడు జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోమని నేడు అడుగుతున్న ఉపాధ్యాయులపై పోలీసులు జరుపుతున్న ధమనకాండను తీవ్రంగా ఖండించారు. సమాజానికి అవసరమైన భావి భారత పౌరులను తయారు చేస్తున్న ఉపాధ్యాయులపై ఇటువంటి చర్యలకు పాల్పడటం దుర్మార్గమని ఆయన అన్నారు. కనుక ఇప్పటికైనా ప్రభుత్వం తన ఆలోచనను మార్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

నగర సిఐటియు ఉపాధ్యక్షులు ఎన్ రామారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం పాటిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. అందులో భాగంగానే రైతులకు మీటర్లను, నేడు ప్రభుత్వ ఉద్యోగులపై జరుగుతున్న తీవ్ర నిర్బంధమని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మేతక వైఖరిని చూస్తే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై కేంద్ర ప్రభుత్వానికి రాసిన లేకపై కూడా అనుమానాలు వస్తున్నాయని ఆయన అన్నారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని తన రాష్ట్రాన్ని, తన వారిని కాపాడుకునే దిశగా అడుగులు వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి వై టి దాస్ మాట్లాడుతూ సిపిఎస్ ద్వారా ఉద్యోగులకు జరిగే అన్యాయాన్ని ప్రశ్నించిన జగన్మోహన్ రెడ్డి నేడు అదేవిధంగా కొనసాగించడం దుర్మార్గమని ఆయన అన్నారు. ప్రభుత్వ హామీని నిలబెట్టుకుని సిపిఎస్ ని రద్దు చేసి తక్షణం ఓపిఎస్ ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు యు రామస్వామి, నీలకంఠం, శశి రెడ్డి, విడివి పూర్ణచంద్రరావు, గంగాధర్, ఒప్పంద కార్మిక ప్రతినిధులు పి శ్రీనివాసరాజు, వివి రమణ తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు కార్మికులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణపై టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పారిశుధ్య నిర్వహణపై టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదులు చేయాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఇప్పటికే టోల్ ఫ్రీ నెంబర్ "0891- 2869129" నగరంలో పారిశుధ్య నిర్వహణపై ఫిర్యాదులు చేయుటకు కేటాయించడం జరిగిందని, ప్రజలు స్పందించి ఈ నెంబర్ కు ఫిర్యాదులు చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేకంగా పారిశుధ్య నిర్వహణపై మాత్రమే ఫిర్యాదులు చేయాలని, ఫిర్యాదు చేసిన 24 గంటలలో సమస్య పరిష్కారం అవుతుందని అలాగే ప్రతి రోజు పారిశుధ్యం పై వచ్చిన ఫిర్యాదులను స్వయంగా ఆమె పర్యవేక్షిస్తానని తెలిపారు. ఫిర్యాదు దారుడుతో నేరుగా ఆమె మాట్లాడి వారిచ్చిన ఫిర్యాదును పరిష్కారం అయ్యిందా లేదా అని స్వయంగా అడిగి తెలుసుకుంటానని తెలిపారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తమ తమ మొబైలలో ఈ ఫిర్యాదు నెంబర్ ను ఫీడ్ చేసుకోవాలని తెలిపారు.

జివిఎంసి పారిశుధ్య విభాగపు అధికారులు ఈ టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను తక్షణమే స్పందించి, ఆయా సమస్యలను నిర్ణీత సమయానికే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించినా సంబంధించిన అధికారులపై చర్యలు తీసుకొనబడతాయని ఆమె ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.